మహాజనులు ప్రత్యేకాంశము
అతి లక్ష్య వస్త్రములు
K. S. BIALKISHAN & SONS

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 140

కె. వి. రావుగారి ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

శుక్రవారం 21-8-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

చైనా బెదరింపులకు లొంగడం కల్ల: శాస్త్రి

న్యూఢిల్లీ, ఆగస్టు 19: చైనా నుంచి భారత్‌కు దుర్వార్త ఇంకా ఉన్నదని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడిక్కడ జాతీయ రక్షణసమితి సమావేశంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు. సరిహద్దు సమస్యపై న్యాయమైన, గౌరవప్రదమైన పరిష్కారం సాధించేందుకు చైనాలో చర్చలు జరపడానికి భారతప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని పునరుద్ఘాటిస్తూ బలప్రయోగ బెదిరింపులకు భారత్ తల వొగ్గడంమాత్రం రల్ల అని ఆయన స్పష్టంచేశారు.

ఈ సమావేశానికి శ్రీ శాస్త్రి అధ్యక్షత వహించారు.

ప్రధాని ఈ ప్రసంగంలో పాకిస్తాన్‌గురించి ప్రస్తావించి భారత్ తన పొరుగురాజ్యాలన్నింటితోను మైత్రీయుతంగా వుండాలని అభిలషిస్తున్నదని, పాక్-భారత్ సంబంధాలను మరింతగా మెరుగుపరచడంపై పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌తో చర్చించే రోజుకోసం ఎదురు చూస్తున్నానని అన్నారు.

దేశంలో ఆహార పరిస్థితిగురించి, హెచ్చు ధరలుగురించి శ్రీ శాస్త్రి ప్రస్తావించి ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం శీఘ్ర చర్యలు తీసుకొంటున్నదన్నారు.

శాంతియుతంగా జరిగే నిరసన ప్రదర్శనలో దౌర్జన్యం కలుగజేసుకోవే తలంపు ప్రభుత్వానికి లేదుకాని ఏ పరిస్థితులలోను దౌర్జన్య చర్యలను సహించబోమాత్రం గ్రహించదగునని ఆయన హెచ్చరించారు

సమితి సమావేశం క్రిందటిసారి ఏప్రిల్ 11 వ తేదీన జరిగింది. అప్పటినుంచి పరిణామాలను శ్రీ శాస్త్రి ఇంతకుముందు సమీక్షించారు. సమితిని ఎంతో త్వరలో జనరల్ జనరల్ చెన్నారెడ్డి, తామే సహాయంతో మందుకుపోవాలని అన్నారు.

అనుకున్నట్లు కరాచీ ఉత్తరవేళ

మాట్లాడుతూ భారత భూభాగానికి ఎటువంటి ప్రమాదం వచ్చినా ఎదుర్కొనేందుకు సైన్యాన్ని ఎలా సిద్ధంచేసేదీ వివరించారు.

జమ్మూ-కాశ్మీర్‌లో యుద్ధవిరమణ రేఖవద్ద పాకిస్తానీల అతిక్రమణలు పెరుగుతూ వచ్చినవని. ఈనెలలో మాత్రం క్రిందటినెలలో కంటె తక్కువని అన్నారు.

ఏవో కొన్ని టెక్నికల్‌శాఖలలో తప్పిస్తే సైన్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్లక్ష్యవైఖరి సాగుతున్నదని చెప్పారు.

భారత వైమానికదళం సాధించిన అభివృద్ధిని జనరల్ చౌధరి సమీక్షించారు, పరిస్థితి మెరుగుపడిన సంతృప్తికరంగా వున్నదన్నారు. రక్షణ శ్రమకు సాగుతున్నదని, ఏవో కొన్ని టెక్నికల్ యూనిట్‌లు తప్పిస్తే మానవబలంగా కూడా పటిష్టంగా వున్నదని చెప్పారు.

ఈ సారి జాతీయరక్షణ సమితి సమావేశం నవంబర్ మాసాంతంలో జరుగుతుంది.

సైప్రస్‌స్థితివిషమిస్తే సేనాని తిమ్మయ్య రాజీనామా?

బాధ్యత ఎక్కువనీ, అధికారం తక్కువనీ నిస్పృహ, విసుగు

లండన్, ఆగస్టు 20:

సైప్రస్ పరిస్థితి ఇంకా విషమించే పక్షంలో అక్కడ సమితి సేనాని పదవికి జనరల్ తిమ్మయ్య రాజీనామా ఇవ్వవచ్చునని ఇచ్చట దౌత్యవర్గాలవారు భావిస్తున్నారు.

సైప్రస్‌లో జనరల్ తిమ్మయ్య నెత్తిన వుంచిన బాధ్యత పెద్దది: దానికి నిర్వహించడానికి ఇచ్చిన అధికారులు అల్పమైనవి అందువల్ల జనరల్ తిమ్మయ్యకు ఈ సేనాపతిత్వం నిస్పృహను, విసుగును పుట్టిస్తున్నదని, ఈమధ్య ఆయన కొంచెం నోరుచేసుకన్నదిగూడా ఇందుకేనని గూడా ఈ వర్గాలవారు అంటున్నారు.

గతవారంలో ఆయన గట్టిగా మాట్లాడినదాన్నిబట్టి చూడగా, త్వరలోనే ఆయన అచ్చటనుంచి బదులుపడవచ్చునన్న భావాన్ని కల్పిస్తున్నది.

ఆ తర్వాత జనరల్ తిమ్మయ్యముందు అన్నమాటలను కొంచెం సర్దుకున్నారంటే, అందుకు సమితి కార్యదర్శి ప్రమేయంకొంచెం వరకు కారణంకావచ్చునని భావించదగుతున్నది. అంతేగాక సమితిమధ్యవర్తి కాపాడడానికి గూడా ఆయన అట్లా జరిగాడని "డెయిలీటెలిగ్రాఫ్"పత్రిక వ్రాసింది.

సైప్రస్‌లో ఈ సదివినుంచి జనరల్‌జ్ఞానిని తొలగించడానికి గూడా ఇదేకారణం అని గూడా డెయిలీ టెలిగ్రాఫ్"వ్రాసింది.

రష్యాసహాయంపై వ్యాఖ్యానం

ఇది ఇట్లావుండగా సైప్రస్‌కు రష్యా సహాయంపై ఇచ్చట సైప్రస్ అధికార వ్యాఖ్యాతలు మాట్లాడుతూ "సైప్రస్‌నుగూర్చి రష్యా ఏమి చెప్పిందో అది చెప్తుంది" అన్నారు.

రష్యా ప్రకటన బ్రిటన్‌కు భయభ్రాంతులను కల్గిస్తున్నదని, నాటోనుంచి గ్రీస్ తన సైన్యాలను ఉపసంహరించడానికి కూడా రష్యా ప్రకటనే కారణమని అన్నారు.

రష్యా ప్రకటనమూలంగా సైప్రస్‌కు గ్రీసులో కంటేనే అధికంగా భూస్థాపితం అయిపోయిందన్నారు.

సైప్రస్ పరిస్థితిని గూర్చి అంకారాలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ టర్కీ విదేశాంగ మంత్రి శ్రీ ఫెరుదీన్ ఎర్కిన్ "సైప్రస్‌లో ఇప్పుడు ఎప్పుడూలేనంత శాంతి ఏర్పడుతున్న"దన్నారు. సైప్రస్‌లో మూడవ వంతుభాగాన్ని టర్కీ వాళ్ళిస్తున్నదన్న ప్రచారాన్ని ఆయన ఖండించారు.

సైప్రస్ అధ్యక్షుడు శ్రీ మకారియోస్ రష్యా ప్రధానికి పంపిన సందేశం మాస్కోలో ప్రకటించబడింది.

దురాక్రమణదారులను హెచ్చరిస్తూ శ్రీ క్రుశ్చేవ్ చేసిన ప్రకటన సైప్రస్ ప్రజలకు చాలా సంతోషాన్ని కల్గించిందని శ్రీ మకారియోస్ ఈ సందేశంలో పేర్కొన్నారు,

ధరల వ్యతిరేక సత్యాగ్రహం

హైదరాబాద్, ఆగస్టు 20: ఆగస్టు 24, 25, 26 తేదీలలో ఏడువేలమంది సత్యాగ్రహులు షెడ్యూల్ బ్యాంకులను, ఆహారధాన్యాల వ్యాపారాన్ని జాతీయం చేయాలని, ధాన్యం నిల్వలను వశం చేసుకోవాలని, రాష్ట్రీ వ్యాప్తముగా స్వచ్ఛంద సేవకులు సత్యాగ్రహము చేస్తారని రాష్ట్ర కమ్యూనిస్టుపక్ష సెక్రటేరియట్ సభ్యుడు శ్రీ వై. వి. కృష్ణారావు ప్రకటిస్తున్నారు.

ధరలు అకాశాన్ని అంటుతున్నాయనీ, అందువల్ల నిలవలను స్వాధీనంలోకి తీసుకొని ధరలను అదుపులోకి తేవాలని కోరుతున్నారు. 25 వ శ్రీ రాజాబహదూర్‌గౌడ్ రాజధానిలో బ్యాంకులవెదుట, 26న శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, నరికొండరు సచివాలయం ఎదుట సత్యాగ్రహం చేస్తారుట. శ్రీ సదాశివం, శ్రీ గోపాల కృష్ణయ్య 24 నుంచి మూడురోజులు నిరశనవ్రతం చేస్తారు. శ్రీ నక్కా మొహియుద్దీన్ 24 వ ఉస్మాన్‌గంజ్ ఎదుట సత్యాగ్రహం చేస్తారు.

హిందూమహాసముద్రప్రాంతం అణ్వస్త్రరహితమండలం చేయటానికి ప్రతిపాదన

కొలంబో, ఆగస్టు 20: హిందూమహాసముద్రప్రాంతాన్ని అణ్వస్త్రరహితమండలంగా ప్రకటించాలని, సింహళప్రధానమంత్రి శ్రీమతి సిరిమావోబండారనాయకే కైరోలో జరుగనున్న విలంధ రాజ్యాల సమావేశంలో ప్రతిపాదిస్తారు.

సింహళ రక్షణ, విదేశాంగవ్యవహారాల సహాయ మంత్రి శ్రీ పెరిక్స్‌వయన్ బండారనాయకే, రాత్రి యిక్కడ ప్రజాప్రతినిధుల సభలో ఈ విషయాన్ని వెల్లడించారు.

చైనా తాలూకు సముద్ర జలాల్లో అమెరికా నౌక

హాంకాంగ్ ఆగస్టు 20: ఆగస్టు 18 వ తేదీనాడు అమెరికా నౌక ఒకటి ఫ్యూఎన్ రాష్ట్రం సమీపంలోని తమ సముద్రజలాల్లో ప్రవేశించినట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

గోల్డువాటర్‌ను చంపుతామని బెదిరింపు

వాషింగ్టన్, ఆగస్టు 20: సెనెటర్ గోల్డువాటర్‌ను చంపుతామని బెదిరింపులు సంగతి తెలిసి అమెరికా ఫెడరల్ దర్యాప్తు సంఘం ఆయన విమానాన్ని మామూలు చోటనూ, వేరే విమానాశ్రయంలో దిగే ఏర్పాట్లు చేసింది.

సెనెటర్ గోల్డువాటర్ ఇల్లినాయ రాష్ట్రంలో స్ప్రింగ్ ఫీల్డులో ఒక సభలో పాల్గొని వాషింగ్టన్‌కు తిరిగివస్తూ వుండగా ఇది ఇట్లా జరిగింది.

"సాయంత్రం వాల్టుగంటలకు గోల్డువాటర్‌ను చంపుతాము" అన్న బెదిరింపులు ఎఫ్. బి. ఐ కి తెలిసి, వారు ఇట్లా ఏర్పాట్లు చేసినట్లు శ్రీ గోల్డువాటర్ వార్తా కార్యదర్శి శ్రీ పీటర్‌వాజ్నర్ అన్నారు.

4-వ ప్రణాళికకు దేశంలోనే యంత్రాల ఉత్పత్తి

—రు 5200 కోట్ల విలువకు ఉత్పత్తి

(స్వకీయ విలేఖరి) భువనేశ్వర్, ఆగస్టు 20:

చతుర్థ ప్రణాళికావసరాలను తీర్చుకునే నిమిత్తము రు 5200 కోట్ల విలువచేసే యంత్రాలను దేశంలో తయారుచేయడలచినట్లు ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోకమెహతా నిన్న ఇక్కడి చెప్పారు.

సచివాలయంలో ఒరిసా మంత్రులు, అధికార్లు సమావేశంలో పంచవర్ష ప్రణాళికల్లో ఉత్పాదనగూర్చి మాట్లాడుతూ, అపరోక్షత్రిని పెంచడానికి అవకాశాలను శ్రీ అశోకమెహతా నొక్కి వక్కాణించారు.

ఆయన ఇంకా యిలా అన్నారు: "సర్వరక్షణలానిచ్చే, 12 వెల్లోనే పూర్తిగాలనులు జరుపబడే మైనర్ ఇరిగేషన్ పథకాలనుమలు జరుపడంలో రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వము తోడ్పడుతుంది. కూలిగారుల ఉత్పత్తిని, కొళ్ళ పేరు పెంపకాన్ని పెంపొందించేందుకు కూడా కేంద్రము సహాయపడుతుంది. మద్రాసు, మహారాష్ట్ర, పంజాబులాంటి రాష్ట్రాలలో 6 శాతాని స్థైగా వ్యవసాయోత్పత్తి పెరుగగా, ఒరిస్సాలో రెండవ పంచవర్ష ప్రణాళికాలనాని 1.3 శాతంమాత్రమే వ్యవసాయోత్పత్తి పెరిగింది. చాలా ఆశ్చర్యకర మైన పరిస్థితి ఒరిస్సాలో యిలావుంది."

జంటనగరాలకు 1320 టన్నుల బియ్యం

తక్కువ ఆదాయ వర్గాలవారికోసం: విజయవాడనుండి ప్రత్యేక రైలులో రవాణా

విజయవాడ, ఆగస్టు 20: జంటనగరాలలోని తక్కువ ఆదాయ వర్గాలవారికి చౌకధర దుకాణాల ద్వారా పంపిణీచేసే నిమిత్తము 1320 టన్నుల అక్కుళ్లు తెదితర రకాల బియ్యం నిన్న రాత్రి ప్రత్యేక రైలులో హైదరాబాద్‌కుపంపడమైనదని ఆంధ్రప్రదేశ్ సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ తాలూకు కోఆపరేటివ్ సబ్-రిజిస్ట్రార్ శ్రీ ఎ. కొండప్ప చెప్పారు.

ఈ బియ్యాన్ని 24 బాక్స్ వ్యాగనుల రైలు పంపడమైనది. బియ్యాన్ని హైదరాబాదుకు చేరవేసే కార్యక్రమాన్ని తనిఖీ చేసేందుకు శ్రీ కొండప్ప ఇక్కడికి వచ్చారు.

ఈ ధర్ కర్మాగారం

హైదరాబాద్, ఆగస్టు 20: శాస్త్రీయ పరిశ్రమల పరిశోధనా డైరెక్టరు జనరలు డాక్టర్ హుస్సేన్ జహీర్ శుక్రవారంనాడు హైదరాబాద్ కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్‌లో రోజుకు మూడు టన్నుల పుట్టాదన శక్తిగల ఈధర్ కర్మాగారమునకు శంకుస్థాపన చేశారు.

ఇటీవల అగ్నిప్రమాదంలో చెడిపోయిన కర్మాగారంస్థానే ఈ పెద్దకర్మాగారం ఏర్పాటు చేస్తున్నారు. ప్రాథమిక పరిశోధనాశాల అజమాయిషీక్రింద ఈ ఏర్పాటు జరుగుతున్నది. ఈథర్ కర్మాగారం, ఆసిస్టెంట్ కర్మాగారంలకు కొత్తభవనాల నిర్మాణంజరిగింది. రెండు నెలల్లో నిర్మాణం పూర్తి అయినప్పుడు ఇది ఆసియాలోని పెద్ద కర్మాగారాల్లో ఒకటిగా వుండగలదు.

ఇవాళే మొదలు
మ్యాట్నీతో

BRN PRODUCTIONS డి.బి.ఎన్ ప్రొడక్షన్స్

దాగుడుమూతలు

నిర్మాత డి.బి.నారాయణ * దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు
రచన ముళ్లపూడి వెంకటరమణ * సంగీతం కె.వి.మహాదేవన్

పాటలు ఆత్రేయ, ఆరుద్ర, దాశరథి
ఛాయాగ్రహణం పి.ఎల్. రాయ్
నృత్యాలు హీరాలాల్, గోపాలకృష్ణ
కళ కృష్ణారావు
ఎడిటింగ్ టి.కృష్ణ
స్టూడియో-వాహిని ఫిల్మింగ్ విడుదల



NVKRS

నేటి నుండి
సెలెక్ట్ (మద్రాసు) లో
రోజూ మ॥ 2-45 సా॥ 6-15 & 9-45
శ్రీదారాసింగ్, శ్రీముంతాజ్, శ్రీమినూ ముంతాజ్, కింగ్‌కాంగ్ మరియు
ప్రపంచ ఖ్యాతి గాంచిన
బుద్ధుగురు మల్లులు
ఫౌలాద్
(ఉక్కుమనిషి)
డ్యాన్సులు, స్టైమాక్సు రంగులలో
23-8-64 ఆదివారం ఉ॥ 10 గం॥ కు
జయ భేరి (తెలుగు)
ఎ. నాగేశ్వరరావు, అంజలిదేవి.

అంధ్రా యూనివర్శిటీ
నోటిఫికేషన్

ఈ దిగువ తెలిపిన పరీక్షలు వాటి రేదులు తెలుపబడిన తేదీలనుండి ప్రారంభమగును. ఈ పరీక్షలకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు వారు ఎన్నుకొన్న సెంటరులకు పరీక్షలు ప్రారంభించుటకు 3 రోజులు ముందుగా పోయి వారి హాల్ టిక్కెట్లను స్వయముగా ఆ సెంటరుకు చెందిన చీఫ్ సూపరింటెండెంటు వారినుండి పరిష్కృత ఐడెంటిఫికేషను సర్టిఫికేట్లను తీసుకుని పొందవచ్చును.

మెట్రిక్యులేషన్, ఓరియంటల్ టైటిల్ పరీక్షలు (ప్రిమినరి) మరియు భాషాప్రవీణ కోర్సుకు ప్రవేశ పరీక్ష	7 వ తేదీ సెప్టెంబరు 1964
ఓరియంటల్ టైటిల్ పరీక్ష—ఫైనల్	14 సెప్టెంబరు 1964
ప్రీయూనివర్శిటీ, బి.ఎ., బి.ఎస్.సి., బి.కాం., (క్రొత్త పాతవరియు రివైజ్డ్ రెగ్యులేషనులు) (బై అర్డరు)	7 వ తేదీ సెప్టెంబరు 1964

యూనివర్శిటీ ఆఫీసు, వాల్తేరు 17-8-64 — ఎం.వి.రాజగోపాల్, రిజిస్ట్రారు.

* వర్గ ప్రకటనలు *

స్థల విక్రయం

కృష్ణానది రోడ్డు (అనగా కింగ్స్‌వే) సికింద్రాబాదు నందు 500 చదరపు గజముల వాణిజ్యస్థలము చక్కటి దుకాణములకు, హోటళ్లకు లేక బ్యాంకు బిల్డింగులకు సరిపడునది అమ్మబడును. వెల నిరమురుకు ఈ దిగువ చిరునామాదారుని కలుసుకొనగలరు.

పి. ఆర్. కృష్ణమూర్తి,
ఇంటి నెం. 1-9-329
(విద్యానగర్ సంగీత పాఠశాల ఎదురుగా)
విద్యానగర్ (అనగా అడ్డగుట్ట సరిసరము) హైదరాబాద్-7.
సమయము: ఉ॥ 6-30 నుండి 9-30 వరకు రేపు సాయంత్రము 6-30 తరువాత

ది ఒరిస్సా ఫారెస్ట్ కార్పొరేషన్ లిమిటెడ్
(ఒరిస్సా ప్రభుత్వ యాజమాన్యములో నడుస్తున్న)
జయపూరు (కోరాపుట్)
కలప వేలము నోటీసు

పాల దుంగలు, కోసిన ముక్కలు, పలకలు, బేటనులు వగైరాలు భారీయెత్తున ఈ క్రింది సా మిల్లులలో అనుకూలముగా సేర్చియుంచబడిన కలప, సెంట్రల్ సా మిల్లు, జయపూరువందు 1964 సెప్టెంబరు 8 తేదీ మంగళవారము ఉదయము 11 గంటల నుండి బహిరంగ వేలములో విక్రయింపబడును. కొనదలచినవారందరు వేలము పాటలో పాల్గొనుటకు ముందుగా కలపను తనిఖీ చేసికొనగోరదగినది. కావలసిన యితర వివరములకు ఆయా సబ్ డివిజనల్ మేనేజర్లకు గాని, లేక క్రింది సంతకపుదారునకు గాని వ్రాసి తెలిసికోవచ్చును.

	సుమారు పరిమాణం
మాతిలి సా మిల్లు, మాతిలి.	11,000 ఘ॥అ॥ కోత కలప.
విజయలక్ష్మి సా మిల్లు, జయపూరు	26,000 ఘ॥అ॥ కోత కలప.
సెంట్రల్ సా మిల్లు, జయపూరు	5,000 ఘ॥అ॥ కోత కలప.
	1,00,000 ఘ॥అ॥ గుండ్రని కలప.

ఎస్. సి. పాత్రి,
డివిజనల్ మేనేజరు, జయపూరు.

మైసూరు ఫారెస్టు డిపార్టుమెంటు,
సౌత్ కూర్గు డివిజన్, హున్సూరు. తేది 24 జూలై 1964
నోటిఫికేషన్

ఇందువలన యావన్మందికి తెలియజేయునది యేమనగా, ప్రభుత్వ కలప డిపోలో యీ క్రింద వివరించిన రకములు, పరిమాణముల కలపను, బహిరంగవేలములో డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, సౌత్ కూర్గు డివిజన్, హున్సూరు, వారిచేగాని, లేక వారి అధికారము పొందిన యితర అధికారిచేగాని, విక్రయింపబడును.

డిపో వుండే స్థలము	అమ్మకము తేదీ మరియు కాలము	అమ్మకమునకు లభించగల పరిమాణము
[1] కూర్గ్ టింబర్ డిపో, హున్సూరు.	1964 ఆగస్టు 24, 25 తేదీలు సోమ, మంగళ వారములు	[1] బిటి Rd 15000 లేక 425cm [2] టేక్ Rd 40000 లేక 1150cm [3] టేకుదూలములు 4500 నెంబర్లు 1, 2, 3, 5, 6, 8 మరియు 9 తరగతులు.
	1964 ఆగస్టు 26 వ తేది బుధవారము	[4] హోన్నె Rd 20000 ఘ. అ. లేక 570 cm [5] పైడిస్ 10000 ఘ. అ. లేక 280 cm [6] J వుడ్ 20000 లేక 570 cm
	1964 ఆగస్టు 27 వ తేది గురువారము	[7] నంది Rd 15000 ఘ. అ. లేక 425 cm [8] మద్ది Rd 30000 ఘ. అ. లేక 850 cm
[2] మతగోడ సెంట్రల్ డిపో, తిరిమల.	1964 ఆగస్టు 28 వ తేది శుక్రవారము	సుమారు 20000 ఘ. అ. లేక 570 cm హోన్నె, నంది, మద్ది మరియు J వుడ్ తునకలు మరియు సుమారు 4000 టేకు దూలములు 9 మరియు 10 వ తరగతికి చెందినవి.
[3] కొలంగపెంట్రల్ టింబర్ డిపో, కలహల్ల.	1964 ఆగస్టు 29 వ తేది శనివారము	20000 ఘ. అ లేక 570 cm హోన్నె, నంది, మద్ది మరియు J వుడ్ తునకలు మరియు సుమారు 600 టేకు దూలములు 9 మరియు 10 వ తరగతికి చెందినవి.
[4] మూర్కల్ సా మిల్స్ డిపో, మూర్కల్.	—డిటో—	సుమారు 10000 ఘ.అ. లేక 280 cm 3' తక్కువ పొడవులుగల టేకు, నంది, తుంటలు, హోన్నె, బకరకమైన తునకలు, మరియు సుమారు 121 ఘ.అ. 15' × 10' × 4' 600 ఘ.అ. లేక 17 cm టేకు & ఎఱుకలప మరియు టేకు, ఎఱుకలపవగాని లదితరమైన పంట చెరుకుగా పనికివచ్చు చిన్నముక్కలు.

అమ్మకము ప్రతిదినము ఉదయము 10 గంటలకు ప్రారంభమగును.
గమనిక: బిటి సిస్టెంబురకము 24-7-1964 ఉ॥ 10 గంటలకు విక్రయింపబడును.

గమనిక :1. పై పరిమాణములు యించుమించుగా వుండును.
2. అమ్మకము షరతులు, నిబంధనలు యథాప్రకారమే వుండును. పూర్తి వివరములు గల నోటిఫికేషన్ కాపీ కావలసినవారు డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, సౌత్ కూర్గు డివిజన్, హున్సూరువారికి దరఖాస్తు చేసి, ఆఫీసు దినములో, ఆఫీసువేళలలో పొందవచ్చును.
3. డిపాల్టర్లు కలప మరల విక్రయింపబడును.
4. డిపాల్టర్లు మరల వేలములో పాల్గొనుటకు అనుమతింపబడరు.
5. మొదటి దఫావేలములో పాల్గొనేవారు, తాము నివసిస్తున్న లేక తమకు ఆస్తి గల ప్రాంతములపై అధికారములగల తహశీల్‌దారు, గ్రామపంచాయితీ చేర్మెన్, తాలూకా బోర్డు ప్రెసిడెంట్, మునిసిపాలిటీ చేర్మెన్‌ద్వారా పొందిన అయిడెంటిఫికేషన్ సర్టిఫికేట్‌ను వేలము జరుపు అధికారి లేక వారి అనుమతి పొందిన అధికారియందు దాఖలుపర్చి, వేలములో పాల్గొనవలెను.
6. వేలము అమ్మకము జరుపు ఆఫీసరుచేత వేలముపాట ఆమోదింపబడగానే పాట మొత్తములో [1/4] నాలుగవవంతును ఆతని డిపాజిట్టులో సహా చెల్లించవలెను. మిగిలిన [3/4] మూడుభాగముల వంతును, వేలము ముగించిన 4 క్యాలెండరు నెలలు లేక సామగ్రి తీసికొని పోవులోపల యేదిముందుగా వుంటే దానిలోపల పైసూరు అధికారప్రాంతములోగల ప్రభుత్వ ఖజానాలోగాని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాలోగాని, స్టేట్‌బ్యాంకు ఆఫ్ మైసూరునందుగాని చెల్లించి పొందిన రసీదు దలవాసు డివిజనల్‌ఫారెస్టు ఆఫీసరు, సౌత్ కూర్గు డివిజన్, హున్సూరు లేక అసిస్టెంట్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, సి.టి.డి హున్సూరు వారికి చేరునట్లు పంపవలెను.
7. ఇతరుల తరపున వేలములో పాల్గొను ఏజెంట్లు అమ్మక నిర్వహణాధికారి సర్టిఫికేట్ పవర్ ఆఫ్ అటార్నీని దాఖలు చేయవలయును.
8. కొనుగోలుదారుడు వెలను చెల్లించి సదరు రసీదుకు పంపిన తరువాత ఆ చలానాను ట్రెజరీ చలానాతో సరిచూచునంతవరకు టింబరు తీసుకొనుటకు అవుచేయబడును. కాబట్టి డ్రాప్పులు డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసరు, సౌత్‌కూర్గు డివిజన్, హున్సూరు లేక అసిస్టెంట్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, కూర్గు టింబర్ డిపో, హున్సూరువారికి చెందునట్లు తీసి పంపినచో కలపను వెంటనే విడుదల చేయబడును.

సం॥ డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
సౌత్ కూర్గు డివిజన్, హున్సూరు.

ఇటీవల కస్సెల్‌లో (పశ్చిమ జర్మనీ) 400 మీటర్ల పరుగుపందెము జరిగినది. పందెమునకు ముందు ఫ్రేవీబురాండ్రు సంసిద్ధులౌతున్నప్పటి చిత్రం. ఎడమనుంచి కుడికి బాచెర్ (జర్మనీ), హ్యూబచ్ (జర్మనీ), రిసౌజ (భారత్), సైమీలు (భారత్) కలరు.

క్రీడారంగం

మహేంద్రకుమార్ చే 143 పరుగులు

హైదరాబాద్‌లో జోనల్ క్రికెట్ పోటీ

హైదరాబాద్, ఆగస్టు 19: హైదరాబాద్ మండల క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీల సందర్భంగా హైద్రాబాద్‌కు సర్వీసెస్‌ను నిన్న ప్రారంభమైన పోటీలో నేడు హైదరాబాదు ఆటగాడు మహేంద్ర కుమార్ 143 పరుగులు గావించారు.

నాలుగురోజులపాటు ఈ పోటీ జరుగుతుంది.

సర్వతోముఖ ప్రతిభాశాలి అయిన మహేంద్రకుమార్ మొత్తం 276 ని మిషాల బ్యాట్‌చేసి 14 బవుండరీలు సాధించారు. రెండవరోజు ఆట ముగిసేసరికి స్కోరు యిలా వుంది.

సర్వీసెస్: మొదటి ఇన్నింగ్స్-223.
హైదరాబాద్: మొదటిఇన్నింగ్స్-210.
మహేంద్రకుమార్ 143: హబీబ్‌ఖాన్ 91 పరుగులకు నాలుగు వికెట్లు.
సర్వీసెస్: రెండవ ఇన్నింగ్స్-బదులికెట్లకు 139.
[మనోహర్‌శర్మ-65 అబిద్ అలీ 34 పరుగులకు మూడు వికెట్లు].

హైదరాబాద్ జూనియర్ క్రికెట్ జట్టు

హైదరాబాద్, ఆగస్టు 19: బెరిగుళూరులో ఆగస్టు 29, 30, 31 తేదీలలో మైసూర్‌లో జరిగే అంతర రాష్ట్ర జూనియర్ క్రికెట్ పోటీలకు (రామచంద్రరావు మెమోరియల్ ట్రాఫీ) హైదరాబాద్‌జట్టుకు తాత్కాలికంగా క్రింది వారు ఎన్నికైనట్లు హైదరాబాద్ క్రికెట్ సంఘ కార్యదర్శి శ్రీ ఘులాం అహమ్మద్ తెలియజేశారు.

జి, లక్ష్మణ్ (కెప్టెన్), ఆయస్, గోవిందరాజ్, సుల్తాన్ సలీం, మహేష్, మోహన్, ప్రభాకర్, విస్ ఎద్వర్డ్స్, ముంతాజ్, మహేశ్వర్‌సింగ్, సంతానకృష్ణ, లతీఫ్ బైన్లాజుద్దీన్, జహిద్ అలీఖాన్, ముజీబ్ రిజేగ్, అరీఫ్ అజాజ్.

హైదరాబాద్ జట్టు ఆగస్టు 26 వతేదీన యిచ్చటనుంచి బెంగుళూరుకు బయలుదేరి వెడుతుంది.

గుంటూరు హిందూ కాలేజీజట్టు గెలుపు

వెటర్నరీ బాస్కెట్‌బాల్ టీము పై

మద్రాసు, ఆగస్టు 19: అక్కడ జరుగుతున్న యెయిడ్‌కాలేజి బాస్కెట్‌బాల్ టోర్నమెంటులో నేటి సాయంకాలం గుంటూరు హిందూకాలేజిజట్టు మద్రాసు వెటర్నరీ టీముపై 100-38 పాయింట్లతో గెలుపొందింది. గుంటూరుటీములో కృష్ణమూర్తి 27, శ్రీనివాసమూర్తి 26, వెంకటేశ్వర్లు 23, శ్యామసుందర్ 12 పాయింట్లు సంపాదించారు.

గుంటూరు జట్టువెంట శ్రీ జి. వి. నరసింహారావు సారథిగా వచ్చారు.

మద్రాసులో యోయాలాకాశాల ఆటలపోటీలు కూడా సమ్మరంగా సాగుతున్నవి.

త్వరలో గోస్వామి విరమణ

బొంబాయి, ఆగస్టు 19: భారత ఫుట్‌బాల్ జట్టు నాయకుడు మణి గోస్వామి (28) మెర్డెకా టోర్నమెంటుకాగానే నేటి పోటీల నుండి విరమించి దలపెట్టు ప్రకటించారు.

రోమ్, టోకియో, జకార్తాలలో జరిగిన పోటీలలో పాల్గొన్న భారత ఫుట్ బాల్ జట్టులో శ్రీ గోస్వామి ప్రముఖ స్థానం వహించి వున్నారు.

మెర్డెకా పోటీలకు వెళ్లే భారత ఫుట్‌బాల్ జట్టును నేడిక్కడ జరిగిన బిజిలిషన్ మ్యాచిలో తారాస్పోర్ట్స్ క్లబ్ 4.3 గోలులతో ఓడించింది.

పోటీ తేదీలు

శనివారం, ఆగస్టు 22

హైదరాబాద్ - ఎ
(405.4 మీటర్లు)
ఉ. 6-30 సుప్రభాతం 6-45 భక్తిరంజని 6-55 సూక్తి ముక్తావళి 7-15 సంకీర్తనం (భక్తిపాటలు) 7-30 ఏవీ. సుగుణమణి: వీణ 7-45 ఆబిద్ హుస్సేన్ ముస్లిం-ఘజల్ 8-15 విజయవాడ వరి 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.
మ. 11-45 మాధ్యమిక పాఠశాలకు (ఉర్దూ) 12-15. బి వరి 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 రేడియో కళాశాల 1-30 స్వరవల్లరి 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన 2-10 ఉ. వా. 2-20 ఉర్దూలో కార్యక్రమము 2-55 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 3-00 కన్నడశ్రోతలకు 3-15 నురటీ శ్రోతలకు 3-30 బాలానందం.
సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 వస్తుతాంశం 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 చిత్రసీమ 7-45 గురుదక్షిణ నాటిక 8-00 బి వరి 8-20 ప్రసంగం (ఉర్దూ) 8-30 రేడియోవార్తావాహిని 8-40 విరామ సంగీతం 8-45 ఈ మాసపుపాట 8-50 విరామ సంగీతం 8-55 ఆం. కార్యక్రమం 9-15 ఉ. వా. 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్ (బి)
కడప
(265.5 మీటర్లు)
విశాఖపట్నం
(322.6 మీటర్లు)
(89.42 మీటర్లు)
ఉ. 6-30 ఎ వరి 7-45 ప్రసార సమాప్తి.
(49.02 మీటర్లు)
8-00 ఎ వరి 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.
(42.02 మీటర్లు)
మ. 11-45 ఎస్. సుగుణమణి: వీణ 12-30 ఎ వరి 2 00 వాతావరణ సూచన 2-10 లలిత సంగీతం: 2-30 ఎ. కె. సి. పటరాజన్: క్లారినెట్ 3-30 ఎ వరి.
(60.12 మీటర్లు)
సా. 6-00 ఎ వరి 8-00 వి. వి. లక్ష్మీనారాయణన్ 8-45 ఎ వరి 9-15 జానపద గీతాలు 9-30 ఎ వరి 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

అమెరికా డేవిస్ కప్ జట్టు

న్యూయార్క్, ఆగస్టు 19: డేవిస్ టెన్నిస్ పోటీలకు అమెరికా (వాటివిజేతలు) జట్టుకు క్రిందివారు తాత్కాలికంగా ఎన్నుకోబడినారు.

పి. ఆర్. మెక్సీ, రాల్‌స్టన్. డబ్ ఎస్ట్రెహ్లింగ్. ఎం. రీస్సెర్, పి. రసారెల్. జె. గ్రాబెనర్.

ఆస్ట్రేలియా స్వీడన్‌పోటీలో గెలుపొందిన దేశంతో అమెరికా ఛాలంజ్‌రౌండులో పోటీ చెయ్యవలసి వుంటుంది.

రాజంపేటలో కలరా: ఒకరి మృతి

రాజంపేట, ఆగస్టు 20: రాజంపేటలో 7 మందికి కలరాపోకగా, మొన్న ఒకరు మరణించారు. సంచాయతీ శానిటరి ఇన్స్‌పెక్టరు శ్రీ కె. లక్ష్మీనారాయణ 3 వేలమందికి కలరా నిరోధక టీకాలు వేశారు. (స్వ. వి.)

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

శనివారం, ఆగస్టు 22

హైదరాబాద్ - ఎ
(405.4 మీటర్లు)
ఉ. 6-30 సుప్రభాతం 6-45 భక్తిరంజని 6-55 సూక్తి ముక్తావళి 7-15 సంకీర్తనం (భక్తిపాటలు) 7-30 ఏవీ. సుగుణమణి: వీణ 7-45 ఆబిద్ హుస్సేన్ ముస్లిం-ఘజల్ 8-15 విజయవాడ వరి 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.
మ. 11-45 మాధ్యమిక పాఠశాలకు (ఉర్దూ) 12-15. బి వరి 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 రేడియో కళాశాల 1-30 స్వరవల్లరి 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన 2-10 ఉ. వా. 2-20 ఉర్దూలో కార్యక్రమము 2-55 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 3-00 కన్నడశ్రోతలకు 3-15 నురటీ శ్రోతలకు 3-30 బాలానందం.
సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 వస్తుతాంశం 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 చిత్రసీమ 7-45 గురుదక్షిణ నాటిక 8-00 బి వరి 8-20 ప్రసంగం (ఉర్దూ) 8-30 రేడియోవార్తావాహిని 8-40 విరామ సంగీతం 8-45 ఈ మాసపుపాట 8-50 విరామ సంగీతం 8-55 ఆం. కార్యక్రమం 9-15 ఉ. వా. 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ
(357.1 మీటర్లు)
ఉ. 6-30 శుభోదయం 6-45 భక్తిరంజని 6-55 సూక్తి ముక్తావళి 7-15 సంగీతశిక్షణ 7-30 వాద్య బృందం 8-15 సాంఘిక 8-30 చిత్రపట సత్యాదేవి.
మ. 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 రేడియో కళాశాల 1-30 వార్తలు-వ్యాఖ్యలు 1-40 హిం. వా. 2-00 బొమ్మరిల్లు.
సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 వస్తుతాంశం 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-40 పల్లెపాట 7-45 గురుదక్షిణ, నాటిక 8-00 శ్రోతలు కోరిన పాటలు 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-45 లలితసంగీతం 8-55 ఆం. ప్రసంగం 9-15 ఆం: కార్యక్రమం 9-25 విరామ సంగీతం 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం 11-05 వాతావరణసూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

మద్రాస్ (ఎ)
(416.7 మీటర్లు)
ఉ॥ 6-45 మంగళగానం 6-50 వాతావరణ సూచన (తమిళం) 6-55 అరుణ్ వాక్కు 7-00 తుదిప్పాడల్‌లో 7-15 త. వా. 7-30 వేణువు 8-00 మధుర గీతం.
మ॥ 1-00 కదంబం 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన 2-00 త. వా. 2-10 వాద్యగోష్ఠి 2-25 వి. ఎస్. మణి.
సా॥ 5-30 ఎస్. రాజం 6-05 ప్రాంతీయ శ్రోతలకు 6-15 శ్రోతల కోరికపై 6-20 (గ్రామస్థులకు (తమిళం) 7-15 త. వా. 7-30 గారి కుప్పస్వామి 8-30 ఢిల్లీనుంచి రిలే 8-40 వేణువు, క్లారినెట్ 9-00 చిత్రగానం 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం మ్యూస్టిక్ అలీఖాన్ (ఢిల్లీనుండి రిలే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)
(211.3 60.98 మీ.)
ఉ. 6-45 ఎ వరి 7-15 సుప్రభాతం 7-30 ఎ వరి.
(211.3, 41.90 మీ.)
మ. 1-00 భజనలు (మలయాళం) 1-40 సరదాపాట 2-00 ప్రసారసమాప్తి.
3-30 ముత్తుక్కుమరియల్ 4-20 పిల్లలకు (ఆంగ్లం).
(211.3, 60.98 మీ.)
సా. 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎవరి 6-20 వాతావరణ సూచన 6-20 వాతావరణ సూచన 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 వేణువు 7-15 సంగీతమాల 7-30 నాటిక (తమిళం) 8-20 ఎస్. రాజం 8-55 ఆంధ్ర కార్యక్రమం 9-15 ఆంధ్ర ప్రసారం 9-30 క్రీడారంగం 9-40 విరామ సంగీతం 9-45 పాశ్చాత్య సంగీతం 10-35 ప్రసారసమాప్తి, జనగణమన.

అమెరికా డేవిస్ కప్ జట్టు

న్యూయార్క్, ఆగస్టు 19: డేవిస్ టెన్నిస్ పోటీలకు అమెరికా (వాటివిజేతలు) జట్టుకు క్రిందివారు తాత్కాలికంగా ఎన్నుకోబడినారు.

పి. ఆర్. మెక్సీ, రాల్‌స్టన్. డబ్ ఎస్ట్రెహ్లింగ్. ఎం. రీస్సెర్, పి. రసారెల్. జె. గ్రాబెనర్.

ఆస్ట్రేలియా స్వీడన్‌పోటీలో గెలుపొందిన దేశంతో అమెరికా ఛాలంజ్‌రౌండులో పోటీ చెయ్యవలసి వుంటుంది.

రాజంపేటలో కలరా: ఒకరి మృతి

రాజంపేట, ఆగస్టు 20: రాజంపేటలో 7 మందికి కలరాపోకగా, మొన్న ఒకరు మరణించారు. సంచాయతీ శానిటరి ఇన్స్‌పెక్టరు శ్రీ కె. లక్ష్మీనారాయణ 3 వేలమందికి కలరా నిరోధక టీకాలు వేశారు. (స్వ. వి.)

కె. లలితాంబికకు సీనియర్ బిరుదు

మదరాసు, ఆగస్టు 17: గురువారం నిర్వహించబడిన దేశపు హైస్కూళ్లకు వార్షిక క్రీడా పోటీలలో స్టాండర్డ్ విద్యార్థిని కె. లలితాంబికకు సీనియర్‌వాంపియన్‌టైటిలును, VIII స్టాండర్డ్ విద్యార్థిని కె. శేషుకు జూనియర్ వాంపియన్‌టైటిలు వరించాయి. (వారిరు పోటీ ఫలితాలు నిన్నటి పత్రికలో ప్రకటించి వున్నాము —సం.

ఫలితాలు: 100 మీటర్లు—1 కె.వి. సరస్వతి, 2. కె. వెంకటలక్ష్మి, 3. బి.ఎల్. సుబ్బమ్మ. 80 మీటర్లు— 1. ఎస్.వి. రత్నమాల, 2. కె.ఎస్. పార్వతి, 3. వి. రమణి. లాంగ్‌జంప్— 1. ఎస్. ఉషు, 2. కె. వెంకట విజయలలితకుమారి, 3. కె. లలితాంబిక. బాల్ త్రో— 1. కె. లలితాంబిక, 2. వి. శారద 3. కె. శకుంతల.

జూనియర్లు:— 80 మీటర్లు— 1. కె. శేషుకు, 2. ఎస్. భార్గవి, 3. వి.వి.ఎస్. జాన్సీ. 50 మీటర్లు— 1. కె. శేషుకు, 2. ఎస్. భార్గవి, 3. పి. గోవిందమ్మ, హైజంప్— 1. పి. ప్రసూన, 2. కె. కేవల, 3. పి.ఎల్. శ్యామల. బాల్ త్రో— 1. పి. శాంతి, 2. కె. ప్రభావతి, 3. ఎస్. భార్గవి.

సబ్‌జూనియర్లు:— 50 మీటర్లు— 1. కె. వీరభద్రమ్మ, 2. ఎస్.వి. గిరిజ, 3. కె. లైమ్ లాంగ్ జంప్— 1. జి. పుష్పం, 2. ఎస్.వి. గిరిజ, 3. సి.హెచ్. పాలమ్మ. హాలీబాల్— 1. ఎస్.వి. గిరిజ, 2. టి. శ్యామ్‌కుమారి 3. కె. వాగమ్మంబి.

పిల్లలు (సీనియర్లు): రన్నింగ్—1. ఎస్. లలిత, 2. కె. విద్యావతి, లైమ్ లాంగ్ జంప్— 1 పి. సుందరి, 2. పి. ఎజయకుమారి 3. విజయలక్ష్మి. మ్యూజికల్ చెయిర్స్— పి ఎస్. లలిత, 2. యశోద, 3. వి. పద్మ. ఉ పిల్లలు (జూనియర్లు): పరుగు— 1. బి ఉమారాణి, 2. ఎస్. కొండమ్మ, 3. కె. లక్ష్మి. ఫ్రాగ్‌రేస్:—1. శేషుశ్రీ, 2. కె. లలిత, 3. శుభశ్రీ కె. అభ్యాసు స్పర్శిది:—(పురుషులు 100 మీటర్లు:—1. ఎస్. మాధవరావు, 2. వి. ఎస్. (ఫ్రెడ్, 3. ఎస్. కృష్ణమనాయుడు. షాట్‌పుట్:—1. ఏం. మాధవరావు, ఎస్. కృష్ణమనాయుడు, 3. ఎస్. నారాయణ (స్త్రీలు):— బాల్ త్రో:—1. టి. వి. మీరాబాయ్, 2. ఎస్. సావిత్రి, 3. ఐ. జాన్సి. 50 మీటర్లు:—1 వ జాన్సి, 2 టి వి మీరాబాయ్, 3. ఎస్ సావిత్రి

శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య జన్మదినోత్సవము

తెనాలి, ఆగస్టు 17: తెనాలి శ్రీ కన్యకా పరమేశ్వరి గ్రంథాలయంలో ఈ నెల 14 వ తేదీ సాయంకాలం 5 గం. లోకల్‌బోర్డు ఛైర్మన్ అథారిటి అధ్యక్షులు శ్రీ కొత్తపల్లి ఉమామహేశ్వరరావు అధ్యక్షతను గ్రంథాలయ పితామహులు గ్రంథాలయోద్ధారకులు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య 75 వ జన్మ దినోత్సవము అతి వైభవముగా జరిగినది. తెనాలి తాలూకా గ్రంథాలయ సంఘం యువ సమాజం మహిళా సమాజాల తరపున శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య గారికి సన్మాన పత్రాలు సమర్పించబడినవి. ఆంధ్ర రత్న గ్రంథాలయం తరపున శ్రీ కల్లూరి కృష్ణమూర్తి, కన్యకా పరమేశ్వరి గ్రంథాలయం తరపున శ్రీ మట్లపల్లి వీరసుబ్రహ్మణ్యం, తాలూకా గ్రంథాలయం తరపున చందువెంకయ్యగార్లు శ్రీ వెంకటరమణయ్యగారికి ఇద్దరు శాల్వలు పుష్పహారాలు సమర్పించారు. శ్రీ గరికెపూడి రామారావు స్వాగతం చెప్పారు. శ్రీ శరణురామస్వామి చౌదరి సభను ప్రారంభిస్తూ శ్రీ వెంకట రమణయ్య ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ సంఘాధ్యక్షులుగా నుండి వివిధ రంగాలలో ఆదర్శమైన సేవ చేశారన్నారు. శ్రీ సంకా శ్రీధరరావు వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

హిందీ యోగ్యతాపత్ర వితరణోత్సవము

తెనాలి, ఆగస్టు 17: తెనాలి హిందీ ప్రేమీ మండలి మహిళా విద్యాలయంలో శ్రీ యస్.వి. కృష్ణమూర్తి (సబ్‌జడ్జి) అధ్యక్షతను విద్యా సాయంత్రం హిందీ యోగ్యతా పత్ర వితరణోత్సవం జరిగినది. బిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యస్. వీరయ్య చౌదరి విద్యార్థులకు యోగ్యతా పత్రాలు పంచి పెట్టారు. ప్రేమీ మండలి అధ్యక్షులు శ్రీ గుంటూరు రాజేశ్వరరావు స్వాగతం చెప్పారు. ప్రిన్సిపాల్ శ్రీ బోయపాటి నాగేశ్వరరావు వందన సమర్పణం చేశారు. (స్వ. వి.)

తణుకులో అకలియాత్ర

తణుకు, ఆగస్టు 15: వెనుకొండ కమ్యూనిస్టు శాఖ సభ్యుడు శ్రీ వంక సత్యనారాయణ నాయకత్వాన అధిక ధరలు తగ్గించాలని బియ్యం కిలో 0-50 లకు అమ్మాలని ఊరేగింపు జరిపి తహశీల్దారుకు మహజరు ఇచ్చారు. కమ్యూనిస్టు పార్టీ మిత్రవారులు ఈ ఊరేగింపు జరిపారు.

నిన్నటిరోజున అరివాడల తరపున శాఖ సభ్యులు శ్రీ ఎస్.ఎల్. దాట్లు నాయకత్వాన పూరేగింపు జరిపి ధరలు తగ్గించాలని కోరుతూ తహశీల్దారుకు విజ్ఞాపన పత్రం సమర్పించారు. (స్వ.వి.)

వరలక్ష్మీ వ్రతోత్సవం

నారాయణవరం, ఆగస్టు 20: పుత్తూరుకు సమీపమునగల నారాయణవరం గ్రామములో వేంచేసివున్న శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయములో రేపు 21 వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల మొదలు రాత్రి 8 గంటలవరకు శ్రీ వేంకటేశ్వర స్వాములవారికి, శ్రీ పద్మావతి తాయారమ్మకు సుగంధ ద్రవ్యాభిషేకములతో నేడు సారయాణలతో శ్రీ వరలక్ష్మీ వ్రతోత్సవం జరుపబడును. (ఇ. వి.)

తాళ్లగరాజు ఆరాధన

తంజావూరు, ఆగస్టు 19: త్యాగరాజ స్వామి ఆరాధన 1965 జనవరి 20 నుండి 23 దాకా జరుగుతుంది. పూర్వం ఎప్పుడూ ఈ ఆరాధోత్సవం మూడురోజులపాటే జరుగుతూవుండేది. ఈ సంవత్సరం నాల్గు రోజులు జరుగుతుంది.

పురాతనత్వం చెడకుండా శ్రీశైలక్షేత్రం పునరుద్ధరణ

మంత్రి ఆలపాటి వెంకట్రామయ్య హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 20: శ్రీశైల దేవస్థాన జీర్ణోద్ధరణ కార్యక్రమం చక్కగా సాగిపోతూవుందనీ, ఈ కార్యక్రమంలో పురాతనమైనటువంటి వాతావరణమును మార్చకుండా పునర్నిర్మాణం చేయడమే ఉద్ధరణ సంఘం యొక్క ఉద్దేశ్యమనీ దేవాదాయశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెం

'విదేశాంగ విధానంలో పెద్దమార్పేదీ ఉండదు'

స్వరణ్ సింగ్ వివరణ: నాగులన్యాయమైన కోర్కెలకు అనుమతించే సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 19: భారత విదేశాంగవిధానాన్ని సమగ్రంగా పరిశీలించి కాంగ్రెస్ కార్యవర్గం నేడు చరిత్ర సృష్టించింది.

విదేశాంగమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్, అంతర్జాతీయ పరిస్థితిని సమీక్షిస్తూ 'ప్రధానంగా నాగరాష్ట్ర' కాశ్మీర్ సమస్యలనుగురించి ముచ్చటించారు. సైప్రస్, వియత్‌నామ్, లావోస్ పరిస్థితుల విషయంలో భారత వైఖరిని ఆయన విశదీకరించారు.

నాగరాష్ట్ర పరిస్థితిపైన, కాశ్మీర్ సమస్యపైన, విదేశాంగమంత్రి చేసిన ప్రసంగంలో వెనుకటి విధానాలలో పెద్ద మార్పు లేదనిపించేలోతున్న మారనదేవీ బహిర్గతంకాలేదు. నాగరాష్ట్రం విషయంలో, భారతప్రభుత్వానికి, వ్యజాతీయులకు మధ్య రాయబారం నిర్వహించటానికి ఒక విదేశీయుణ్ణి ఆహ్వానించటంలోని ఔచిత్యంపై కొందరు సభ్యులు పందేపోలు వెలిబుచ్చారు. దీనికి సర్దార్ స్వరణ్ సింగ్ సమాధానంచెప్పుతూ, కెనెడీ మైకేల్ స్కాట్‌ను స్వర్గీయ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ స్వయంగా అహ్వానించారని, ప్రస్తుత ప్రభుత్వం, ఆ విధానం సక్రమంగానే ఉన్నదని భావించినందువల్ల, అదే విధానాన్ని అమలుపరిస్తున్నదని తెలిపారు. నిర్దోష వాయకులను సందేహాలు, భయాలు ఏవైనా ఉంటే వాటిని తొలగించే ఉద్దేశ్యంతో వారితో సంప్రదింపులుజరుపబడతాయన్నారు. ఇతరరాష్ట్రాల మాదిరి నాగరాష్ట్రంగూడా భారత అంతర్భాగంగా ఉంటుందనే ప్రధానమైన షరతుకు లోబడి వారు కోరే న్యాయమైనకోర్కెలను అనుమతించటం జరుగుతుందన్నారు.

భారత పాకిస్తాన్ సంబంధాలు

కాశ్మీర్ సమస్య విషయంలో భారతదేశం అనుసరిస్తున్న విధానంలో విధమైనమార్పు ఉండదనివెల్పుతూ, పాకిస్తాన్‌తో సంబంధాలను అభివృద్ధి పరుచుకోవాలికి భారతదేశం ఎంతో కుతూహలంగా ఉన్నదని విదేశాంగమంత్రి చెప్పారు. కాశ్మీర్‌ను పాకిస్తాన్‌కు కట్టబెట్టాలని ఆలోచిస్తున్నవారిని ప్రోత్సహించటం తగదని యీ సమావేశానికి ఆహ్వానించబడిన ఒకవ్యక్తి హెచ్చరించారు. ప్రస్తుత విధానాన్ని తీవ్రంగా మార్చివేసేపక్షంలో అవాంఛనీయమైన పరిణామాలకు దారితీసి, దేశం యొక్క మొత్తం శ్రేయస్సుకు గొప్ప హాని కలుగుతుందని ఆయన వివరించారు. కాశ్మీర్ ప్రధాని శ్రీ జి. ఎమ్. సాదిక్, తన ప్రభుత్వాన్ని శీఘ్రంగా పటిష్టం చేసుకుంటూ, అధికారపక్షమైన జాతీయ మహాసభను పునరుజ్జీవింప చేయటానికి చురుకుగా చర్యలు తీసుకుంటున్నందుకు కాంగ్రెస్ కార్యవర్గం హర్షం ప్రకటించింది. షేక్ అబ్దుల్లాపట్ల కాశ్మీర్ ప్రజలు, మొదట్లో ప్రదర్శించిన ఆ ఉత్సాహాతిశయాలు క్రమక్రమంగా క్షీణించిపోతున్నట్లు కనుపిస్తున్నది. పాకిస్తాన్ వాదాన్ని బహిరంగంగా బలపరుస్తున్న మౌలానా ఫరూకీ కొంత మద్దతు ఆకర్షిస్తున్నారు. షేక్ అబ్దుల్లాయొక్క అస్పష్టమైన వైఖరి, ప్రజలలో ఆయనకుగల అభిమానంపై దెబ్బతీస్తున్నది. మాజీ ప్రధాని బక్షీ గులామ్ మహమ్మద్ యిప్పుడు మౌనంగా ఉంటున్నట్లు యీ సమావేశం గమనించింది.

కళాకారులకు వార్షిక బహుమతులు

సంగీతనాటక అకాడమీ సర్వసంఘం ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 19: సంగీతం, నృత్య, నాటక కళాకారులకు సంగీత నాటక అకాడమీ సర్వసంఘం వార్షిక బహుమతులను, ఫెలోషిప్పులను ప్రకటించింది.

సంగీతంలో బహుమతులు లభించినవారు శ్రీ చిత్తూరు సుబ్రహ్మణ్యంపిళ్ళై, కురూర్ చిన్నస్వామి అయ్యర్, శ్రీ రహీముద్దీన్ ఖాన్ డగ్గార్, శ్రీ విలాయత్‌ఖాన్.

నాట్యంలో బహుమతులుపొందిన వారిపేర్లు: శ్రీమతి వెంకటలక్ష్మి, శ్రీ బిర్జూ మహారాజ్, శ్రీ మణిమాధవ చక్కార్: శ్రీ పారాదిరామ. నాటక దర్శకత్వానికి శ్రీ టి. ఎస్. రాజమాణిక్యానికి, నటనకు శ్రీ కేశవరావ్ దాతేకు బహుమతులు లభించాయి.

అకాడమీ ఫెలోషిప్పులు పొందినవారు- శ్రీ టి. ఎల్. వెంకటరామ అయ్యర్, శ్రీ బీరేంద్ర కిషోర్‌రాయ్ చౌధరి, ప్రొఫెసర్ బి. ఎస్. దేస్‌పాండే, శ్రీమతి సి. సరస్వతి బాయ్.

సర్వసంఘం విన్న న్యూఢిల్లీలో సమావేశమై ఈ నిర్ణయాలు చేసింది.

శ్రీ నెహ్రూ మృతిపట్ల విచారాన్ని వ్యక్తంచేస్తూ, సర్వసంఘం ఒక సానుభూతి తీర్మానాన్ని చేసింది.

శ్రీయుతులు గోపీకృష్ణ్ బందోపాధ్యాయ్, అతాఉల్‌బాపుశర్మ, ఉస్తాద్ అల్తాఫ్ హుస్సేన్ ఖాన్, ముస్తాక్ హుస్సేన్‌ఖాన్‌ల మృతిపట్ల సర్వసంఘం విచారాన్ని వ్యక్తంచేసింది.

దేశంలో లక్షకుపైగా గృహాల నిర్మాణం

ఆంధ్రలో 4.931 ఇళ్లు: రాష్ట్రాలవారీ వివరాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 19. కొనసాగుతున్న పారిశ్రామిక గృహ నిర్మాణపథకం క్రింద ఈ ఏడాది మార్చి ఆఖరుకు 1,38,318 ఇళ్లు నిర్మించబడ్డాయి. అందులో ఆంధ్రప్రదేశ్ 4,931 ఇళ్లను నిర్మించింది.

కేంద్ర పబ్లిక్ వర్క్స్, గృహనిర్మాణాలమంత్రిత్వశాఖ ఇంతవరకు ఈ పథకం నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వాలకు, యజమానులకు సహకార సంఘాలకు రు 4875.32 లక్షలను అడ్వాన్సుగా యిచ్చింది. ఇందులో సబ్సిడీగా రు 2.195.00 లక్షలు అప్పుగా రు 2.582.31 లక్షలు యివ్వబడినాయి.

ఇంతవరకు నిర్మించబడిన ఇళ్లల్లో, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మించినవి 1,11,249 పారిశ్రామిక యజమానులు నిర్మించినవి 23.169, సహకార సంఘాలు నిర్మించినవి 3,900.

ఎక్కువసంఖ్య ఇళ్లు మహారాష్ట్రలో (29,181) నిర్మించబడినాయి, తర్వాత ఉత్తరప్రదేశ్ (26,977), గుజరాత్ (18,896) వస్తాయి.

రాష్ట్రాలవారీగా, నిర్మించబడిన ఇళ్ల సంఖ్యలు ఈవిధంగా ఉన్నాయి:-బీహార్ (12,011) పశ్చిమబెంగాల్ (9,503) మైసూరు (9.321), మధ్య ప్రదేశ్ ((8,195), మద్రాసు (5,253) ఆంధ్రప్రదేశ్ (4,931), పంజాబు (4752), రాజస్థాన్ (3,543), ఢిల్లీ (2,867), ఒరిస్సా (2,801), కేరళ (466), అస్సాం (303).

బంజరు భూముల సాగుకు సబ్సిడీ

పార్వతీపురం సమితి హరిజనసభ్యుల కోర్కె

హైదరాబాద్, ఆగస్టు 19: పార్వతీపురం పంచాయతీసమస్యకు చెందిన హరిజన, గిరిజన సభ్యులు పార్వతీపురం బ్రాంచి హైస్కూలులో గత ఆదివారం సమావేశమై బంజరుభూములు దఖలుచేయబడిన పట్టాదార్లకు వల్లపుపంటలు పండించుటకుగాను రు 500 చొప్పున సబ్సిడీగా ఇప్పించాలని ప్రభుత్వాన్నికోరుతూ తీర్మానించారు.

ప్రతి పంచాయతీలోను చౌకడిపోలను ఏర్పాటుచేయాలనీ ప్రస్తుతమున్న బంజరు భూములను పేదవారికి అయిదు యకరాలు చొప్పున ఇప్పించి పట్టాలు ఇప్పించవలసిందిగాను తీర్మానించారు.

సమావేశానికి శాసనసభ్యుడు శ్రీ పోతులగున్నయ్య అధ్యక్షతవహించారు.

బ్యాంకుల్‌ద్వారా హరిజనులకు, గిరిజనులకు ఇళ్లు కట్టుకొనుటకు ఉచితముగా రు 50 చొప్పున ఇవ్వవలసిందిగాను హరిజన, గిరిజన బాలబాలికలకు బోర్డింగ్, వసతిగృహాలను నెలకొల్పాలని, ఉపకారవేతనాలు ఇప్పించా నికూడా తీర్మానించారు.

న్యూఢిల్లీలో 17-వ తేదీన రాష్ట్రపతి డా. ఎస్. రాధాకృష్ణన్ అధ్యక్షతను నెహ్రూ స్మారక సంఘ సమావేశం జరిగింది. 107 మంది సభ్యులకల ఈ సంఘం స్వర్గీయ ప్రధానమంత్రి స్మృతిని శాశ్వతంచేసే మార్గాలను గూర్చి చర్చించింది. సమావేశంలో ప్రసంగిస్తున్న రాష్ట్రపతిని. ఆయన ప్రక్కన ఉపరాష్ట్రపతి డా. జాకీర్ హుస్సేన్‌ను, శ్రీమతి ఇందిరా గాంధీని ఈ చిత్రంలో చూడవచ్చు.

వచ్చే ఎన్నికలకు 'చాలా ముందే' నదీజలాల వివాదం పరిష్కారం

డా॥ కె. ఎల్. రావు ఆశాభావం: కేంద్రమంత్రితో ఆంధ్ర, మహారాష్ట్ర, మైసూరు ముఖ్యమంత్రుల చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 20:

కృష్ణా, గోదావరినదీజలాల పంపకం సమస్య వచ్చే సార్వత్రిక ఎన్నికలకు "చాలా ముందుగానే" పరిష్కారం కాగలదని తాము భావిస్తున్నామని కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి డా॥ కె. ఎల్. రావు నిన్న యిక్కడ ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు ముఖ్యమంత్రులు తమతో మంతనాలు జరిపిన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

నేటి సమావేశంలో ఈ సమస్యకు సంబంధించిన వివిధఅంశాలపై సమాలోచనలు జరిగాయనీ, రాష్ట్రాలు ఒకదాని దృక్పథాన్ని మరొకటి అవగాహన చేసుకుంటున్నందువల్ల, పరిస్థితి ఆశాజనకంగా ఉన్నదని చెప్పవచ్చు నని కూడా ఆయన తెల్పారు.

ఈవేళ మంతనాలు రెండు గంటలకుపైగా కొనసాగాయి. ఇవి "అత్యంత స్నేహపూరిత వాతావరణంలో" నడిచినట్లు డా. రావు చెప్పారు.

జాతీయ అభివృద్ధిమండలి వచ్చే నెల మూడవ వారంలో సమావేశంకావచ్చు. ముఖ్యమంత్రులు ఆ సమావేశానికి హాజరయ్యేందుకు వచ్చినప్పుడు ఈ చర్చలు మళ్లీ కొనసాగుతాయి.

వివిధరాష్ట్రాల మధ్య అభిప్రాయ భేదాలను పరిష్కరించడానికి పరిష్కర్తను ఎందుకు నియమించరాదని ప్రశ్నించగా, నదీజలాల కేటాయింపు విషయమై వివాదాలు వచ్చినప్పుడు, సమాలోచనల ద్వారా అవి పరిష్కారం కాకపోతే కేంద్ర ప్రభుత్వం భావిస్తేనే, చట్టరీత్యా వాటిని ట్రిబ్యూనల్‌కు నివేదించే అవకాశం ఉంటుందని డా. రావు సమాధానం చెప్పారు. "ఇవి సమాలోచనల ద్వారా పరిష్కారం కాగలవని మేము ఇంకా భావిస్తున్నాం" అని కూడా ఆయన అన్నారు.

నేటి సమాలోచనలో ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు ముఖ్యమంత్రులు శ్రీయుతులు కె. బ్రహ్మానందరెడ్డి, వి. పి. నాయక్. ఎస్. నిజలింగప్ప, నీటిపారుదలశాఖల మంత్రులు శ్రీయుతులు ఎ. పి. సుబ్బారెడ్డి ఎస్. బి. చవాన్, వీరేంద్రపాటిల్, కేంద్ర నీటిపారుదలశాఖ ఉపమంత్రి శ్రీ ఎస్. డి. మిశ్రా పాల్గొన్నారు.

కోయినా ప్రాజెక్టు క్రింద విద్యుదుత్పత్తిని అభివృద్ధి పరచేందుకు, వెనుకబడిఉన్న కొంకణ్ జిల్లాలకు నీటిపారుదల వసతులు కల్పించేందుకు మహారాష్ట్రప్రభుత్వం కృష్ణా నది నీటిని పశ్చిమదిశగా మళ్లించవచ్చునా? అన్నసమస్య నేటి సమావేశంలో ప్రధాన చర్చనీయాంశం అయిందని తెలిసింది.

ఈ మళ్లింపును ఆంధ్రప్రదేశ్, మైసూరు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. మళ్లింపుమూలంగా, ఆ రాష్ట్రాలు ఇదివరకే చేపట్టిన నీటిపారుదల పథకాల అమలుకు అంతరాయం కలుగుతుందని ఆంధ్రప్రదేశ్ భావిస్తోంది. తన భూభాగంలో కల కొన్ని వెనుకబడిన ప్రాంతాలకు నీటిపారుదల వసతులు కల్పించడానికి మైసూరు మరికొంత నీరు కోరుతున్నది.

ప్రస్తుతం కృష్ణానదిపైటిలో ఆంధ్రప్రదేశ్‌కు 800 యూనిట్లు, మైసూరుకు 600 యూనిట్లు, మహారాష్ట్రకు 400 యూనిట్లు కేటాయించటం జరిగింది.

తమ రాష్ట్రంలో ఇదివరకే చేపట్టిన పథకాలు 760 యూనిట్లనీరు కావలసి ఉంటుందనీ, అందువల్ల తమకు కేటాయించిన నీటిని ఇంకా లగ్గించే వీలులేదనీ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు నేటి సమాలోచనలో స్పష్టం చేసినట్లు తెలిసింది.

ప్రస్తుత పరిస్థితులలో వ్యవసాయావసరాలకు నీరు సరఫరాచేసే పథకాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వవలసిఉన్నది కాబట్టి, విద్యుదుత్పత్తి నిమిత్తం నదీజలాలను మళ్లించరాదనికూడా ఆంధ్రప్రదేశ్, మైసూరు రాష్ట్రాలు పేర్కొన్నట్లు తెలియవచ్చింది. వ్యవసాయావసరాలకే మహారాష్ట్ర నీరు కోరుతున్నట్లయితే "లగసర్దుబాట్లు" చేసుకొనడానికి అవి సంసిద్ధత వెల్లడించినట్లు కూడా తెలిసింది.

ఈ వివాదాన్ని పరిష్కర్తకు నివేదించాలని మహారాష్ట్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ పట్టుపట్టారట. మహారాష్ట్ర భౌగోళికంగా అనుకూలమైన స్థానంలో ఉన్నప్పటికీ, "ఈ సమస్యపై అవేశకావేషాలను నివారించేందుకు శీఘ్రంగా న్యాయసమ్మతము, ఆమోదనీయము అయిన పరిష్కారం సాధించేందుకు, సహేతుకమైన జాతీయ విధానాన్ని అనుసరిస్తాం"ని ఆయన తెల్పారు.

కృష్ణానదినీటిని పశ్చిమానికి మళ్లించినప్పుడు దాని వినియోగించుకొనడానికి విశేష విద్యుచ్ఛక్తి-నీటిపారుదల పథకాలను మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కేంద్ర ప్రభుత్వానికి నివేదించిందనీ, "సాంకేతిక అంశాం దృష్ట్యా, వాటిపై కేంద్రప్రభుత్వమైఖరి అంత అనుకూలంగాలేద"ని శ్రీ ఎస్. బి. చవాన్ సమావేశానంతరం విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

కేంద్ర సమాజ వికాస మంత్రి చర్చలు

మద్రాస్, ఆగస్టు 19: పంచాయతీలు, సహకార సంస్థలు, సమాజాభివృద్ధి వ్యవస్థల ద్వారా వ్యవసాయోత్పత్తిని పెంపొందించే విషయమై నేడు సచివాలయంలో చర్చలుజరిగాయి.

కేంద్ర, ఆహార, వ్యవసాయం, సమాజాభివృద్ధి సహకారం మంత్రిత్వాలు, ప్రణాళికా సంఘం ఈ లక్ష్యసాధనకు ఆచరణసాధ్యమైన కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు కేంద్ర సమాజాభివృద్ధిశాఖమంత్రి శ్రీ ఎస్. కె. డే సమావేశానంతరం చెప్పారు.

శ్రీ ఎస్. కె. డే కేంద్రఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి సమావేశానికి హాజరై రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలును సమీక్షించారు. నూతన వ్యవసాయ పద్ధతులను అనుసరించుటలో రైతుల ఇబ్బందులు చర్చకువచ్చినట్లు శ్రీడే తెలియజేశారు.

టోకు వర్తకుల సంఘం ద్వారా బియ్యం సరఫరా

కలెక్టరు సలహా: రాజధానిలో ఏర్పాటు

హైదరాబాద్, ఆగస్టు 19: హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలకు సక్రమంగా బియ్యం సరఫరా అయ్యే నిమిత్తం, నాణ్యం, ధరల కంట్రోలును నిలబెట్టుటకు గాను కలెక్టరు సూచనపై జంటనగరాల్లోని బియ్యం టోకువర్తకులు, మిల్లర్లు కలసి "హైదరాబాద్ సికింద్రాబాద్ బియ్యం టోకువర్తకుల సంఘం"ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ ప్రకటన ద్వారా తెలుస్తోంది.

జంట నగరాలకు కావలసిన బియ్యాన్ని ఇక నుంచి పరిసర జిల్లాల్లో ఈ సంఘం ఖరీదు చేస్తారు. సంఘానికి కలెక్టరు ఇచ్చే పర్మిట్ పైన రాజధానికి బియ్యం రవాణా అవుతాయి. వుత్పత్తిదార్లకు, చిల్లర వర్తకులకు వాడకపు దార్లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిర్ణయించిన ధరలప్రకారము చెల్లింపబడుతుంది.

జంట నగరాల్లో చిల్లరవర్తకులకు బియ్యం ఉనికి సంఘంద్వారా మామూలుమేరకు సప్లయి అవుతుంది. చిల్లరవర్తకులకు జారీచేసిన బియ్యం రకాలను సంఘం కార్యాలయంలోను, జిల్లా సప్లయి ఆఫీసరు కార్యాలయంలోను పుంచుతారు. వారిపైన కిలో ధంకూడా వ్రాసిపుంచుతారు. ఇందువలన విక్రయం పన్ను ఎగవేతకూడా తగ్గుతుందని భావించబడుతోంది. సంఘం ద్వారా వల్గాండ వరంగల్లు, మహబూబ్ నగర్ మెదక్ జిల్లాలనుండి బియ్యం తెప్పించడానికి ఏర్పాటు జరిగాయి. ఇదిగాక కృష్ణా జిల్లా కలెక్టరు శ్రీ అంజద్ అలీఖాన్ రాజధానికి బియ్యం రవాణాచేయడానికి ప్రత్యేక లైళ్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు.

ఆర్థికమంత్రి కార్యక్రమం

హైదరాబాద్, ఆగస్టు 19: ఆర్థిక మంత్రి శ్రీ యం. చెన్నారెడ్డి 20 న శ్రీశైలంవెళ్లి 23 తేదీకి తిరిగివస్తారు.

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, ఆగస్టు 19: ఉస్మానియా విశ్వవిద్యాలయ వాణిజ్య కళాశాల విద్యార్థి సమితి కార్యనిర్వాహకులు. ఉస్మానియా పట్టభద్రులసంఘం కార్య నిర్వాహకులు ఇవాళ ఉదయం గవర్నరును సందర్శించారు.

తెనాలితాలూకా హైస్కూలు టీచర్ల దుస్థితి

తెనాలి, ఆగస్టు 18: తెనాలి తాలూకా హైస్కూలు మారిసు పేట బ్రాంచి స్కూలు ఉపాధ్యాయులు 8 మాసాలుగా జీతాలు అందని కారణంగా నానా కష్టాలు పడుతున్నట్లు తెలుస్తున్నది. (స్వ.వి.)

పొదుపుకోసం ఉన్నత విద్యావ్యయంలో కత్తెర

భవన నిర్మాణాలు తగ్గించాలని విద్యాశాఖకు ఆర్థికశాఖ సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 19: ఉన్నత విద్యకు సంబంధించి అవుతున్న ఖర్చులను సాంస్కృతిక కార్యకలాపాలకు అవుతున్న ఖర్చులను తగ్గించడం సాధ్యం ఏమో ఆలోచించవలసిందిగా కేంద్ర విద్యాశాఖ వారిని ఆర్థికశాఖవారు అడిగినట్లు తెలుస్తున్నది.

ప్రభుత్వం ఖర్చులో రు. 70 కోట్లవంకు తగ్గించడానికి, పొదుపు చేయడానికి నీలుగా జరుగుతున్న ప్రయత్నాలలో భాగంగా ఈ సూచన చేయబడింది.

1964-65 బడ్జెట్ విద్యాశాఖక్రింద ఖర్చుల తగ్గింపు వ్యవహారాన్నిగురించి ఇప్పుడు ఈ శాఖకు, ఆర్థికశాఖకు మధ్య మంతనాలు జరుగుతున్నాయి.

ఇతర శాఖలలో వ్యయకర్తనాన్ని గురించి గూడా ఇట్లాగే మంతనాలు సదుస్తున్నాయి.

అయితే విద్యాశాఖవారు ఈ ఖర్చును ఇట్లా తగ్గించడం సాధ్యంకాదని భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

కాని ఆర్థికశాఖవారు విద్యాశాఖక్రింద ఈ వ్యయకర్తనం భవన నిర్మాణాల పద్దులో జరగాలని సూచిస్తున్నట్లు తెలుస్తున్నది. భవన నిర్మాణ కార్యక్రమాలను ఆపడమో, లేక తగ్గించడమో చెయ్యాలని ఆర్థిక శాఖవారు అంటున్నారు.

విద్యాశాఖవారు నాల్గవ ప్రణాళిక కార్యక్రమాలకు సంబంధించి, అధ్యాపకుల శిక్షణ మొదలైన కొన్నిసంగతులను ముందు జరిపించాలని కుంటున్నారు. ఇప్పుడు వ్యయకర్తనపు ఆలోచనలు, ఈ కార్యక్రమాల నిర్వహణ కోసం ఈ శాఖవారు అడుగుతున్న అదనపు నిధులకు ప్రతిబంధకం కాగలదని భావించబడుతున్నది.

విద్యాశాఖ ఆలోచనలో ప్రణాళికా సంఘం వారుగూడా ఏకీభవిస్తున్నారు. కాని ఇంతవరకు, ఈ "ముందు కార్యక్రమాలకు" వారి అనుమతి లభించలేదు.

పాదయాత్రికుల రాక

హైదరాబాద్, ఆగస్టు 18: ఢిల్లీకిపాదయాత్ర చేస్తున్న ముగ్గురు మద్రాస్ నగర కాంగ్రెసు కార్యకర్తలు సోమవారంనాడు మద్రాస్‌నుండి ఇక్కడికి చేరారు. శ్రీయుతులు పి. ఎఫ్. పార్థసారథి, జి. గోవిందస్వామి, డి. దామోదరం ఆగస్టు 22 న ఢిల్లీమాబాద్, అదిలాబాద్‌మీదుగా నాగపూర్‌కు బయలుదేరుతారు. నవంబరు 14 కు ఢిల్లీచేరి స్వర్గీయ నెహ్రూ సమాధిపైన పుష్పమాల పుంచదలచారు.

మేయర్ శ్యామారావుకు అభినందన

హైదరాబాద్, ఆగస్టు 19: మేయరుగా ఎన్నికైనందుకు శ్రీ శ్యామారావును అభినందించడానికిగాను రాంబజార్ నివాసులు ఒక సభ ఏర్పాటుచేశారు. పెద్దలందరికి చౌకగా సక్రమంగా ఆహారధాన్యాలు సరఫరా అయ్యేందుకుగాను సాహసోపేతమైన చర్యలు తీసుకుంటున్నట్లు అభినందనలకు కృతజ్ఞత తెలుపుతూ శ్రీ శ్యామారావు చెప్తారు.

శ్రీ శ్యామారావును అభినందించడానికి హిందీనగర్ చంబల్‌గూడా ప్రేంనగర్‌లో కూడా సభలు జరిగాయి.

కార్పొరేషన్ ప్రత్యేక సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 20: ఆహార ధరలనుగూర్చి చర్చించడానికిగాను 21 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు మునిసిపల్ కార్పొరేషన్ ప్రత్యేక సమావేశం జరుగుతుంది.

ఫార్మసీ డిప్లమా పరీక్ష ఫలితాలు

హైదరాబాద్, ఆగస్టు 19: రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణమండలి 1964 జూన్‌లో నిర్వహించిన ఫార్మసీడిప్లమా ఆఖరు సంవత్సరం పరీక్షలో ఈ క్రింది నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

1 4 5 6 7 15 16 17 19 20 21 22 23 25 26 27 28 29 32 33 34 35 36 37 40 41.

ఫార్మస్యూటికల్ కెమిస్ట్రీలో మాత్రం తప్పిన 10 39 నంబరు అభ్యర్థులకు మరల ఆ సబ్జక్టులో పరీక్షకు కూర్చొనుటకు అనుమతి ఇచ్చారు.

తలనెప్పిని తరమండి

తలనెప్పులు, జలుబు, ఫ్లూ, జ్వరము, కండరముల నెప్పులకు అల్పిడ్ బిళ్ళలు బహు త్వరితంగా పనిచేస్తాయి. సేవించిన వెంటనే దుష్టగుణములను అరికట్టి అల్పిడ్ తన శక్తితో బాధను విత్మాలిస్తుంది. నెప్పులను త్వరితంగా శేషరహితం చేయటానికి రెండు అల్పిడ్ బిళ్ళలు చాలు.

అల్పిడ్‌లో శక్తిగలమందులున్నవి.

ఆల్పిడ్

బెంగాల్ ఇమ్యూనిటీవారి వస్తువు.

మీరంతట మీరే చూడండి...

ఆనందతరంగితమైన కాశ్మీర్ లోయలో విశ్రాంతిని అనుభవిస్తూవున్న వీరితో మీరుకూడా చేరండి. ప్రతి సంవత్సరం ఈ ఋతువులో మీరు మహదానందం పొందవచ్చు. సరస్సులలో, పచ్చిక మైదానాలలో మంచుతో ప్రవహించే నదులలో మీరు కులాసాగా కాలం గడపవచ్చు.



కాశ్మీర్‌లో ఆకురాలుకాలం మరువలేనిది

డిపార్ట్‌మెంట్ ఆఫ్ టూరిజం, భారత ప్రభుత్వము.

DA 64/239

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ శ్రావణ శు॥ త్రయోదశి
1964 సం॥ ఆగస్టు 21 శుక్రవారం
శు॥ త్రయోదశి ప. 9-11; ఉత్తరాషాఢ ఉ. 7-44; వర్జ్యం ప. 12-2 ల 1-45 కు.
శు॥ చతుర్దశి ఆగస్టు 22 శనివారం శ॥ చతుర్దశి ప 10-20; శ్రవణం ప. 9-31; వర్జ్యం ప. 1-43 ల 3-23 కు.

ఆంధ్రపత్రిక

ఒకులేయివి యెూరించిన
ఫరవర యుపయిదుము లన పేనంబుసాగు దా
న్యులకు నవి సేరుకునికి
పరయణము పరమధర్మవిదముల కెల్లన్.
(సుధాధరము)

శ్రీ క్రోధి సం॥ శ్రావణ శు॥ త్రయోదశి
శుక్రవారం

లడక్‌లో చౌకీలు

లడక్ నిస్సైనికమండలంలో తను నెలకొల్పిన ఏడు సైనిక చౌకీలను ఎత్తివేసి అక్కడినుంచి వైదొలగడానికి చైనా అంగీకరించవచ్చు సింహళ ప్రధాన మంత్రి పార్లమెంటరీ కార్యదర్శియైన ఫెలిక్స్ బండారనాయకే మొన్న ప్రజాప్రతినిధుల సభలో చెప్పడం హర్షించదగిందే. కాని సింహళ ప్రభుత్వం చైనా తరఫున ఈ సంగతి చెప్పడం ఇది మొదటిసారికాదు. క్రితం ఫిబ్రవరి ఆఖరువారంలో చైనా ప్రధాని చౌ-ఎన్-లై కొలంబో వచ్చి నాలుగు రోజులపాటు సింహళ ప్రధాని సిరిమావోతో చర్చలు జరిపి వెళ్లిపోయినప్పటినుంచీ, లడక్‌లో చౌకీల ఎత్తివేతకు చైనా సుముఖంగా ఉన్నదనే విషయం అడపాదడపా సింహళం చెబుతూనేఉంది; అయినా ఈ ఆరునెలల్లో చైనా వైఖరిలో వచ్చిన మార్పుగాని, చౌకీలను ఎత్తివేయగల జాడకావి కన్పించలేదు. ఇప్పటికీ "చైనా చౌకీలను ఎత్తివేయడానికి అంగీకరించవచ్చు" అని మాత్రమే శ్రీ ఫెలిక్స్ బండారనాయకే అనడాన్నిబట్టి, చైనా ఇదమిత్థంగా ఒక నిర్ణయానికి రాలేదనే స్పష్టమౌతోంది. అదిగాక ఫిబ్రవరి 26న శ్రీమతి సిరిమావోతో చౌ-ఎన్-లై జరిపిన చర్చల సందర్భంలో ఈ చౌకీల విషయం ప్రస్తావనకు రాగా ముందు భారత ప్రభుత్వం తమతో సంప్రదింపులకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటిస్తే లడక్ నిస్సైనిక మండలంలో చౌకీల ఎత్తివేత విషయం అల్లోనిస్తామని చౌ ఎన్ లై చెప్పినట్లు-అధికార ప్రకటనలో లేకపోయినా—అనధికార వర్గాల ద్వారా బయటపడ్డ సంగతి గుర్తుండే ఉంటుంది. దీనినిబట్టి లడక్‌లో చౌకీలను ఎత్తివేసే ప్రతిపాదన చైనా తనకుతానై సంకల్పించినదికాదని, ఈ ప్రతిపాదనను చైనా ఆమోదించి అమలు జరపాలంటే కొలంబో ప్రతిపాదనలతో నిమిత్తం లేకుండా చైనాతో సంప్రదింపులకు సంసిద్ధమని ముందుగా భారతప్రభుత్వం ప్రకటించాలని భావించవలసిఉంది. మరి ఆ మరతు ఇంకా అలాగేఉందో లేక చర్చలు సానుకూల మయ్యేట్లు జేయరతుగా చౌకీల ఎత్తివేతకు చైనా అంగీకరిస్తుందేమో తెలియదు.

లడక్ నిస్సైనికమండలంలో చైనా చౌకీల ఎత్తివేతకు సంబంధించి భారత ప్రభుత్వ వైఖరి ఏమిటో ఇదివరకే స్పష్టం చేయబడింది. చైనా "అంగీకరించవచ్చు" అని వారు వీరు చెప్పడం గాకుండా తానిలా చేయదలచినట్లు చైనాయే ఒక ఖచ్చితమైన ప్రతిపాదనతో ముందుకు రావాలి; అప్పుడిరు ఉభయులు చర్చించుకుని ఒక నిర్ణయానికి రావచ్చు అన్నదే ఆ వైఖరి. కీ॥ శే॥ జవహర్ లాల్ నెహ్రూ కృతం బడ్జెట్ సమావేశంలో లోక్ సభలో ఇదే విషయం ప్రస్తావించి "లడక్‌లో చౌకీల ఎత్తివేతకు చైనా సుముఖంగా ఉన్నట్లు సింహళ ప్రధానమంత్రి నాకు వ్రాశారు; నిస్సైనిక మండలంలో చౌకీలన్నిటి ఎత్తివేసే విషయం మాట్లాడితేనే మీరు సిద్ధంగా ఉన్నారా? అలా చౌకీలు ఎత్తివేయడం కొలంబో ప్రతిపాదనలను పాటించినట్లు మీరు భావిస్తారా? అని అడిగారు. ఇలాగే అంతక్రితం రస్సెల్ ఏనుపు వచ్చిన ఇద్దరు ప్రతినిధులుకూడా నన్నడిగారు. ఉభయపక్షాలు నిస్సైనిక మండలంలో ఎలాంటి చౌకీలు ఉండరాదని చర్చల ద్వారా ఒకఒప్పందానికివచ్చేవీలుంటే ఈ సంగతులన్నీ పరిశీలించడం నాధ్యమవుతుందని వారికి చెప్పాను," అన్నారు. ఆతరువాత మే 17వ తేదిన బొంబాయి ఎ. ఐ. సి. సి. సమావేశంలో మాట్లాడుతూకూడా శ్రీ నెహ్రూ చైనా ఒక ప్రతిపాదనతో ముందుకువస్తే నిస్సైనిక మండలంలో చౌకీలు నెలకొల్పరాదనే సంగతి పరిశీలిస్తామని పునరుద్ఘాటించారు. ఇప్పటికీ భారత ప్రభుత్వవైఖరి ఇదే.

ఒకవేళ చైనా లడక్‌లో చౌకీలు ఎత్తివేయిదలచినట్లు తానై ఒక ప్రతిపాదనతో ముందుకువస్తే ఆ ప్రతిపాదనను పరిశీలించడానికి భారత ప్రభుత్వం పూనుకోవడం కొలంబో ప్రతిపాదనలకు విరుద్ధంకాదా అన్న సందేహానికి అవకాశం లేకపోలేదు. కొలంబో ప్రతిపాదనల ప్రకారం లడక్ నిస్సైనిక మండలంలో చైనా భారతదేశాలు రెండూ పోరచౌకీలు ఏర్పాటు చేసుకోవచ్చునని,పరస్పరం చర్చలద్వారా ఆ చౌకీలసంఖ్య నిర్ణయించుకోవాలని ఉంది. భారతదేశంతో నిమిత్తం లేకుండా, తనకుతానై ఏకపక్ష నిర్ణయంగా పోరచౌకీలుకూడా కాకుండా నైనికచౌకీలనే చైనా నెలకొల్పింది; ఇప్పుడీ చౌకీలను తొలగించడానికి చైనా సుముఖమవడంలో ఉద్దేశ్యాలు (1) నిస్సైనిక మండలంలో భారతదేశం కాలుపెట్టకుండా చేయాలని (2) ఈ ఎరకు లొంగి భారతదేశం చర్చలకు సిద్ధమైతే కొలంబో ప్రతిపాదనలను పక్కకు నెట్టివేసినట్లు కాగలదని. నిస్సైనిక మండలంలో మనకు చోటు లేకపోయినా, చైనాకుకూడా లేకుండా పోతోందిగదా అని సంతృప్తిపడగలం,కాని కొలంబో ప్రతిపాదనలను త్రోసి రాజనాలనే చైనా దురుద్దేశ్యాన్ని సహించలేం. అందుకే కీ॥ శే॥ నెహ్రూ చైనా, కొలంబో ప్రతిపాదనలకు సంపూర్ణంగా ఆమోదించాలని, ఆ ప్రతిపాదనల ఆధారంగానే చర్చలు జరపదలచినట్లు ప్రకటించాలని పదేపదే స్పష్టంచేసి ఉన్నారు.

కనుక చైనాగాని, చైనా తరఫునగాని ఏ ప్రతిపాదన వచ్చినా కొలంబో ప్రతిపాదనలకు అనుగుణంగా ఉన్నప్పుడే భారతకు పరిశీలనార్హం అవుతుంది.

న్యూఢిల్లీ, ఆగస్టు 19: వాషింగ్టంలోని భారత రాయబార శాఖలో అమెరికా చర్చ సందర్భంలో అధ్యక్షుడు జాన్సన్ వ్రాసిన లేఖను ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి సంపిన జవాబు నిన్న వైట్ హౌస్‌లో అందజేయబడింది.

ప్రతికూల పక్షాల ప్రదర్శనలు, ఆందోళనలు

పాల్గొనవద్దని ప్రజలకు కాంగ్రెస్ కార్యవర్గం విజ్ఞాపన

న్యూఢిల్లీ ఆగస్టు 19:

దేశంలో ప్రస్తుత ఆహారపరిస్థితిని అగమ్యగోచరం చేసుకొని ప్రతికూలఎత్తులు లేవదీస్తున్న ఆందోళనలను బలపరచవద్దని ప్రజలకు కాంగ్రెస్ కార్యవర్గం విజ్ఞప్తిచేసింది.

ఆహార పరిస్థితిపై కార్యవర్గం చేసిన తీర్మానంలో ఇందుకు సంబంధించిన భాగం ఈ విధంగావుంది. దేశమూ, ప్రభుత్వమూ ఉత్పత్తి పెంచటానికి, పంపిణీని మెరుగైనదిగా చేయటానికి, ధరలను అదుపుచేయటానికి సమగ్ర చర్యలు తీసుకుంటూ వుంటే వివిధ ప్రతికూలపక్షాలు సమాజానికి విఘాతంగానూ ఉపద్రవంగానూ కార్యకలాపాలు సాగిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రదర్శనలనేవి అక్షేపయోగ్య ప్రకటనకు, శ్రమజీవుల సమస్యలకు న్యాయ సమ్మతమైన పరిష్కారాలు కావచ్చు. కాని అవి శాంతి భద్రతలకు భంగంకలిగే పరిస్థితి దారితీసి, ప్రభుత్వంయొక్క, ప్రజలయొక్క దృష్టిని అత్యంత అవసరమైన అభివృద్ధి కార్యకలాపాలనుంచి ఇతరత్రా మరలించే పక్షంలో వాటిని నిరసించవలసివుంటుంది. ఉత్పత్తికి ప్రతిబంధం కలిగించి, ఆర్థిక వ్యవస్థనే అస్తవ్యస్తంచేసి, ప్రతికూల శక్తులు నిరిక్షిస్తున్న కొరతలనే అధికంచేసే ప్రస్తుత పరిస్థితిలో ప్రదర్శనలు పూర్తిగా అనుచితాలని ఎంచవలసి వుంటుంది. కనుక అటువంటి కార్యకలాపాలతో ఎంతమాత్రం సంబంధం పెట్టుకోవద్దని ఈ కార్యవర్గం ప్రజలను కోరుతున్నది. ఈ క్లిష్టపరిస్థితిలో సహాయ సహకార వైఖరివల్లనే ఫలితాలుసాధించగలుగుతాము.

ప్రతికాంగ్రెసువాదీ ఈ సమయంలో తన బాధ్యతను గుర్తించి, ప్రస్తుత పరిస్థితియొక్క వాస్తవాన్ని అన్ని వర్గాలప్రజలకూ వివరించ, వివిధప్రజలను, అదుపు చర్యలను అనుసరించటంలో పరిసహకారాన్ని పొందటానికి ప్రయత్నించాలి. చవక దుకాణాల నిర్వహణలో, వర్తకులు, ఉత్పత్తిదారులు సక్రమంగా నడుచుకొనేటట్లు చేయటంలో కాంగ్రెసువారూ, కాంగ్రెసు సంఘాలూ సహాయంచేయగలవు, చేయాలి.

నీటిస్థితికి మించి నిరాడంబరత్వంలోనూ, ముఖ్యంగా ఆహారధాన్యాల విషయంలో వృథా వ్యయం నివారించడంలోనూ కాంగ్రెసువారు ఇతరులకు మార్గదర్శకంగా వుండాలని, సంపన్నవర్గ సంప్రదాయాలకు అనుగుణంగా ప్రవర్తించవలసిన బాధ్యతవారిపై వున్నదని కార్యవర్గం భావిస్తున్నది. ప్రస్తుత పరిస్థితిని ధైర్యంగా ఎదుర్కొనే వాతావరణాన్ని కల్పించేందుకు కృషిచేయవలసిందిగా ఈ కార్యవర్గం దేశంలోని బాధ్యతగల పౌరులందరినీ కోరుతున్నది.

ఆహారధాన్యాల వ్యాపారానికి కార్పొరేషన్

ఆహారధాన్యాల వ్యాపారం నిర్వహించడానికి ఒక కార్పొరేషన్‌ను వెంకొల్పాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని కార్యవర్గం గుర్తించి, ప్రపంచంలో అనేకదేశాలలో ఆహారధాన్యాల వ్యాపారాలు, ఏదో ఒకరకంగా సమాన్య స్వరూపాన్నిబట్టి ఏదో కొంత ప్రభుత్వ ప్రమేయం ఉంటూనే ఉంది. జపాన్‌లో బియ్యంవ్యాపారం పూర్తిగా ప్రభుత్వపరంగానే సాగుతోంది. ఆస్ట్రేలియాలో గోధుమ వ్యాపారమంతా ప్రభుత్వమే నిర్వహిస్తోంది. ఇటు ఉత్పత్తిదారులకు అటు వినిమయదారులకు ధరలను స్థిరపరచడంలో ఉపయోగపడే వీలుంటుందనబట్టి ఈ వ్యాపారంలో ప్రభుత్వసంస్థలే ఏర్పాటుచేయాలనే నిర్ణయాన్ని కార్యవర్గం అమోదిస్తున్నది. అయితే ఈ సంస్థను రెడ్ టేపిజంగాని, ప్రభుత్వ వ్యవహార నిబంధనల బారదబందీ (టేపువల్ల వినిమయదారులకు ధర పెరగడం తప్ప మరేమీ ఉండదు) లేకుండా ఖచ్చితంగా వ్యాపారపద్ధతిలోనే పడుపులాభకర కార్యవర్గం ఆశిస్తోంది. ఆహారధాన్యాల వ్యాపారంలో బలమైనస్థితి పొందగలిగేట్లుగా ఈ కార్పొరేషన్‌కు తగినన్ని అధికారాలు ఇవ్వడం అవసరం. కార్పొరేషన్‌కు సంబంధించిన వివరాలు త్వరగా వేసేటప్పుడు ఈ విషయాన్ని దృష్టిలోట్టుకొంటారని కార్యవర్గం విశ్వసిస్తోంది,

కమ్యూనిస్టు పెద్దల సత్యాగ్రహం

భారత కమ్యూనిస్టుపార్టీ 26 వ తేదీనుంచీ దేశవ్యాప్తంగా జరుగబోతున్న సత్యాగ్రహంతో పార్టీ అధ్యక్షుడు ఎస్. ఎ. డాంగే సహా ప్రముఖనాయకులు 5 గురు పాల్గొనవున్నారు.

శ్రీ డాంగే బొంబాయిలోనూ, డాక్టర్ పి. ఎ. ఆహ్మద్ ఉల్లర ప్రదేశ్‌లోనూ, శ్రీ ఎం. ఎస్. గోవిందన్ నాయర్ తిరువనంతపురంలోనూ, శ్రీయుతులు యోగీంద్రశర్మ, రమేశ్‌చంద్ర ఢిల్లీలోనూ సత్యాగ్రహం చేస్తారు.

పార్టీ కేంద్ర కార్యదర్శివర్గం నేటి సమావేశంలో ఈ నిర్ణయం చేసింది. ఈ కార్యదర్శి వర్గంలోని గత ముగ్గురు—శ్రీయుతులు చంద్ర రాజేశ్వరరావు, పి. సి. జోషీ, జి. అధికారి, సత్యాగ్రహం జరపటానికి అనుమతి లభించలేదు.

ప్రజల దినావస్థకు బాధ్యులైన 'దుష్టత్రయం'నికి వ్యతిరేకంగా ఈ సత్యాగ్రహం చేస్తున్నట్లు పార్టీ పేర్కొన్నది. ఆహారం, ధరల, అధికారం. ఈ మూడింటిని అక్రమంగా కూడబెట్టినవారిని 'దుష్టత్రయం'గా పార్టీ అభివర్ణించింది.

బెంగాల్‌లో పార్లమెంటు సభ్యులు శ్రీమతి రేణూచక్రవర్తి, శాసనసభ్యుడు సోమనాథలాహిరీ, రాష్ట్రపార్టీ కార్యదర్శి భవసేన్ సత్యాగ్రహం చేస్తారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ సెప్టెంబరు 25-న దేశమంతటా జరుపదలచిన సత్యాగ్రహం చేస్తారు.

నాగాలాండులో శాంతి స్థాపన

న్యూఢిల్లీ, ఆగస్టు 19: నాగాలాండులో యుద్ధవిరమణ అమలు జరుగుతుంది, కొహిమాలో నాగా వేర్పాటువాదుల ప్రతినిధులకు, భారత ప్రభుత్వానికిమధ్య శాంతి సమాలోచనలు ప్రారంభం కావడము-ఒకే రోజున అనగా సెప్టెంబరు 6 వ తేదీనాడే జరుగుతుందని తెలియవస్తున్నది.

ఈ మంచివార్తను భారత ప్రధాన్య ప్రతినిధివర్గం స్వరూపం ఆగస్టు 23 లోగా నికరం చేయబడుతుందనిగూడా తెలియవస్తున్నది. అనగా విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేపాల్‌కు జయబేరి వెళ్ళుముందు గానే ఈ విషయంలో అన్ని ఏర్పాట్లు జరుగుతాయి.

ఇది ఇట్లావుండగా అక్కడ కొహిమాలో విధించబడిన కర్ఫ్యూ నిర్బంధాలు కొంత వరకు సడలించబడినాయి. ఈ కర్ఫ్యూ రాత్రిపూట అమలు జరుగుతోంది.

'హడ్తాల్'కు కమ్యూనిస్టులు మద్దతు నుకొరేదుకుగాను ఆ పార్టీ కేంద్రసంఘం సభ్యుడు మధూలిమాయీ ఇన్సాఫ్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గాన్ని సభ్యులను కలుసుకొన్నారు. శ్రీయుతులు డాంగే, అధికారి, జోషీ, రమేశ్‌చంద్ర, యోగీంద్రశర్మలతో శ్రీ లిమాయీ చర్చలు జరపగా ఏకగ్రీవంగా జరిగాయి.

'హడ్తాల్' కేరళ్, లమపార్టీ లోక్‌సభ పక్షే సమావేశంలో ప్రతిపాదించ దరిని విశ్వాసరాహిత్య తీర్మానికి, దేశమంతటా తిరిగి ఎన్నికలు జరపాలనే కోరికకూడా కమ్యూనిస్టుల సద్దతును శ్రీ లిమాయీ కోరినట్లు తెలిసింది.

కమ్యూనిస్టు నాయకులు వెంటనే జవాబుమీ ఇవ్వలేదనీ, రహస్యంగా తాము సంప్రతించుకొని తెలియుతామన్నారనీ తెలిసింది.

4 వ ప్రణాళికకు 5100 కోట్ల ఎగుమతి లక్ష్యం

విదేశీ విపణులను సమర్థవంతంగా అర్థాంతరంగా నిలిపి వేయరాదని వ్యాపార మండలి హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 19:

నాల్గవ ప్రణాళిక ఎగుమతి లక్ష్యాలను గురించి నడుస్తున్న వివాదం యిప్పుడు సమసిపోయినట్లు చెప్పవచ్చు. అయిదుసంవత్సరాల కాలంలోను రు 5100 కోట్లు నాల్గవప్రణాళిక ఆఖరు సంవత్సరంలో రు 1100 కోట్లు న్యాయమైన ఎగుమతిలక్ష్యాలుగా నిర్ణయించటానికి నేడు సమావేశమవుతున్న వ్యాపార మండలి మొత్తంమీద సుముఖంగా ఉన్నట్లు తెలియవచ్చింది.

ప్రణాళికా సంఘం తరపున డా. ఎ, కె, ఆర్. వి. రావు, యీ అంశ జట్ల పూర్తి అంగీకారాన్ని వ్యక్తపరుస్తూ, యీ లక్ష్యాలను సాధించగల ఒక విధానాన్ని రూపొందించటంలో తన లోడ్పాటు పూర్తిగా అభిస్తుందని హామీ యిచ్చారు.

ఎగుమతి అర్జనలు యీ స్థాయిలో ఉండాలంటే ప్రభుత్వంలోని వివిధ శాఖలు ఎంతో సహకారంతో పనిచేయాలని వాటి కార్యకలాపాలు అత్యుత్తమమైన పద్ధతిలో సమన్వయింప బడవలసి ఉన్నదనీ వ్యాపారమండలి స్పష్టంచేసింది. ఒక సమగ్రమైన విధానం, దీర్ఘకాలం కొనసాగవలసిన అవశ్యకతపై కూడా మండలి నొక్కిచెప్పింది.

ప్రపంచ విపణుల పోటీకి భారత ఎగుమతులు తట్టుకొని నిలబడగలగాలన్నట్లయితే ఒక విధానాన్ని అనుసరించి పెట్టుబడులు పెట్టటం, నూతన పద్ధతులలో ఎగుమతి రంగాలను పునర్వ్యవస్థీకరించటం ముఖ్యంగా అవసరమని వ్యాపార మండలి సూచించింది.

వంట నూనెల ఎగుమతిపై యిటీవల విధించబడిన నిషేధంవల్ల మండలి విచారం తెలిపింది. విదేశీ విపణులను నిలుపుకోవాలన్నట్లయితే ఎగుమతి సరుకుల సప్లయిలు తెప్పురకుండా కొనసాగటం అత్యవసరమని వ్యాపారమండలి ఎగుమతులను హఠాత్తుగా నిలిపివేయటం వల్ల విదేశీ కొనుగోలుదారులకు గల విశ్వాసం తీవ్రంగా దెబ్బతిని విదేశాలలో పరపతి, ఈ మార్కెట్లు నిమ్నులు కోల్పోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నది. ఎగుమతికి తగినంత సరుకును అభివేయటానికి, వ్యాపారపరి శ్రమికి రంగాలను పునర్వ్యవస్థీకరించి తగినంత సహాయాన్ని యివ్వాలని మండలి సూచించింది.

ప్రభుత్వం చేపడుపు

ముఖ్యమంత్రులకు శాస్త్రి సలహా

న్యూఢిల్లీ, ఆగస్టు 19: జాతీయ రక్షణ సమితి, నెహ్రూ స్మారకసంఘం సమావేశాల సందర్భంగా యిచ్చటవున్న వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు నేడు ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రితో రెండుగంటలసేపు చర్చలు సాగించారు.

దేశీయ వ్యవహారమంత్రి శ్రీ జి. ఎల్. నందా, ఆర్థికమంత్రి, సమాచారశాఖమంత్రి అపరశాఖమంత్రి కూడా ఈ చర్చలకు హాజరైనారు.

ప్రభుత్వం పాటుపడు పాటించవలసిన అవశ్యకతలపై అందరు ముఖ్యమంత్రులకు తానిచ్చిన వివ ప్రాసిన లేఖ వివరాలను శ్రీ శాస్త్రి తెలియజెప్పినట్లు తెలుస్తున్నది. ఉత్పత్తిగతి తగ్గకుండా పాటుపు పాటించాని ప్రధాని సలహాయిచ్చారు. పరిపాలనా యంత్రాంగాన్ని పటుతరం చేయవలసిన అగత్యాన్నికూడా వివరించారు.

ఆహార పరిస్థితి

వివిధ ప్రాంతాలలో ఆహార పరిస్థితికూడా ఈ సమావేశంలో సమీక్షించబడింది. ప్రస్తుతపు యిబ్బందులు తాత్కాలికమైనవనీ, కేంద్రం సహాయంతో వాటినిదాటి గట్టెక్కగలుగుతామని ముఖ్యమంత్రులు చెప్పినట్లు తెలుస్తున్నది.

కామరాజుతో అబ్దుల్లా మంతనాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 19: షేక్‌అబ్దుల్లా నేడు కాంగ్రెసు అధ్యక్షునితో ఒక అరగంట సేపు సంభాషణలు జరిపారు.

అంతకుముందు కాశ్మీర్ ప్రధాని శ్రీ సాదిక్ కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి కలుసుకున్నారు.

శ్రీ అబ్దుల్లా పరిశ్రమలమంత్రి శ్రీ దాసప్పనుగూడా చూచారు.

వాంఛూతో రష్యా నిపుణుల మంతనాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 19: సోవియట్ రష్యా నిపుణులు నేడు భర్తు సులశాఖ కార్యదర్శి శ్రీ వాంఛూతోను, మంత్రి శ్రీ సంజీవరెడ్డితోను సంభాషణలు జరిపారు.

సహకారసంఘాలచట్టం

--కొన్నిప్రధానాంశాల పరిశీలన

శ్రీ తోట రామస్వామి
[ఆంధ్రప్రదేశ్ సహకారశాఖమంత్రి]

(నిన్నటి తరువాయి)

6. ప్రభుత్వ సహాయం : సహకార సంఘాలకు ప్రోత్సాహం, ప్రోద్బలం కల్గించటానికి వాటిల్లో ప్రభుత్వపు భాగస్వామ్యం చాలా మంచి పద్ధతిగా గుర్తించబడింది. అందువల్ల ఈ చట్టంలో సహకార సంఘాలకు ప్రభుత్వపు సహాయము, ప్రభుత్వ భాగస్వాములకు సంబంధించిన ఏర్పాట్లు చేయబడ్డాయి. సహకార సంఘాల్లో ప్రజలు పెట్టే ధనానికి రక్షణ చేకూర్చేందుకు కూడా తగు ఏర్పాట్లు ఈ చట్టంలో ఉన్నాయి. ఈ బాధ్యతను నిర్వహించేందుకు కొంతమంది వ్యక్తులను నియమిస్తారు. ఈ వ్యక్తుల సంఖ్య మూడుకు మించకూడదు. అట్లా కాని పక్షంలో కమిటీలోని మొత్తంసభ్యులలోమూడవ వంతుగా ఈ మనుష్యుల సంఖ్య ఉండవచ్చు. ఈ విషయం సెక్షను 33 (1) లో విశదం చేయబడింది.. ఇట్లా నియమితులైన సభ్యులకు ఎన్నికలసందర్భంలో వోటింగ్‌హక్కు ఉండదు. ఎన్నికలలో వారు పాల్గొనేందుకు కూడా వీల్లేదు. ఈ విషయాన్ని సెక్షను 25 (2) చెబుతోంది. ఇందుకు నియమించబడే మనుష్యులు సమర్థులు, అనుభవజ్ఞులు అయి ఉండేట్లు చూడటానికి కూడా చట్టంలో ఏర్పాట్లు ఉన్నాయి. అంతేగాక నుటాతత్వాలను తంత్రాలను లోలగించేందుకు కూడా ఇందులో ప్రయత్నం జరిగింది.

7. ఆడిట్ : సహకార సంఘం తాలూకు లెక్కలను సరిగ్గా 'ఆడిట్' చేయిస్తూ ఆ సంఘాలు పని చేస్తున్నవి తీరులో నిష్పక్షపాతాన్ని పెంపొందించుకొని సక్రమంగా సహకార సంఘాల రిజిస్ట్రారు తన బాధ్యతలను సంతృప్తికరంగా నిర్వహించడం సాధ్యం కాదు. అయినా ఈ ఆడిట్ పని స్వేచ్ఛగాను, స్వతంత్రంగాను జరిగేందుకు అనుకూలంగా సహకార శాఖలో ప్రత్యేక ఆడిట్ విభాగాన్ని ఏర్పాటు చేయటానికి ఈ చట్టం పూనుకుంటున్నది. ఈ విభాగం 'చీఫ్ ఆడిటర్' క్రింద పని చేస్తుంది. ఇతరు సహకార సంఘాల రిజిస్ట్రారు అజ్మాయిషీ క్రింద పని చేస్తూ ఉంటాడు. సహకారంలో ఆడిట్ జరిగేందుకు ఆడిట్ సర్టిఫికెట్లు జారీ చేసేందుకు కాల వ్యవధి ఏర్పాటు చేయబడింది. (సెక్షను 50.) ఆడిట్‌లోపాలను సవరించేందుకు కూడా ఈ చట్టంలో ఏర్పాటు ఉన్నది (సెక్షను 54.)

8. దర్యాప్తు: ఇన్‌స్పెక్షను : సెక్షను 51, సెక్షను 52 దర్యాప్తులు, ఇన్‌స్పెక్షనుకు సంబంధించినటు వంటివి. సహకార సంఘం యొక్క యోగక్షేమాలకు అనుగుణంగా ప్రవర్తించని వ్యక్తుల యొక్క కార్యకలాపాలను హద్దుల్లో పెట్టడానికి ఇవి ఉద్దేశించబడినాయి.

9. సర్చార్జి : సహకార సంఘాల్లో అక్రమపు పనులను, పొల్పడిన వ్యక్తులపై సర్చార్జి విధింపును సంబంధించిన అంశం కూడా ఈ చట్టంలో ఉంది. ఇది చాలా సమగ్రమైంది. విస్తృతమైంది. సహకార సంఘం సమ్మతి కుదిర్చినపు బుద్ధితో వ్యవహరించినవారిని బెదిరిపోకుండా ఇది ఉద్దేశించబడింది.

సహకార సంఘంలో సభ్యులైన ఇరువురు మైన సరిపాలన జరిగేందుకు వీలుగా ఈ చట్టంలోని ఆడిట్, దర్యాప్తు, ఇన్‌స్పెక్షను, జప్తు — భాగాలు సంబంధించిన అంశాలు ఉద్దేశించబడినాయి.

10. అప్పు యిచ్చే బ్యాంకుల అధికారాలు : సహకార సంఘాలు బకాయి పడ్డ అప్పులు తీర్చకపోతుంటే ఆ సొమ్మును వసూలు చేసేందుకు చాలా సందర్భాలలో సహకార సంఘాల సంచాలకుతీర్పులు కూడా సమర్థవంతంగా తీసుకోవటం లేదు. ఈ సంచాలకుతీర్పుల్లు కూడా బకాయిలు పెడురుగున్నవారు, కావటమే ఇందుకు ఒక కారణం అందువల్ల ఇటువంటి బకాయిలను వసూలు చేసుకునే అధికారాలు అప్పు యిస్తున్న బ్యాంకులకు ఈ చట్టం కల్పిస్తున్నది. సంచాలకుతీర్పుల్లు తగిన చర్యలు తీసుకోకపోతే ఈ చట్టంలోని 63వ సెక్షను ప్రకారం అప్పు యిచ్చే బ్యాంకులు తమ సొమ్మును రాబట్టుకునేందుకుగా చర్యలుతీసుకోవచ్చును.

11. లిటిగేషను వ్యవహారం : అనవసరమైన, దీర్ఘమైన, ఖర్చుతో కూడిన లిటిగేషను లేకుండా పరులు జరుపుకోవాలంటే సహకార సంఘాలు అన్ని తగాదాలను కోర్టుదు పోకుండా తేల్చుకోవలసి ఉంటుంది. ఇందుకు అనుకూలంగా 61, 62 సెక్షన్లలో ఇటువంటి తగాదాల పరిష్కారానికి తగిన పద్ధతి ఏర్పాటు చేయబడింది. ఇది సులభంగా ఖర్చు లేకుండా తొందరగా తగాదాలు పరిష్కారమయ్యేందుకు అనుకూలమైన పద్ధతి. అప్పులు ఆప్పీళ్లు, రివిషన్ మొదలైన వ్యవహారాల్లో అధికారం చాలావరకు రిజిస్ట్రార్లకు యిందు నివ్వబడ్డై ఉన్నది. ముఖ్యంగా డబ్బుకు సంబంధించిన వ్యవహారాల్లో ఈ అధికారం యిట్లా చెల్లుతున్నది. కాని ఇవ్వబడు ప్రభుత్వపరమైన సహకార ట్రిబ్యూనల్ (న్యాయస్థానాలు) ఏర్పాటు చేయబడుతున్నాయి. వీటిల్లో జుడిషియల్ అధికారులు పని చేస్తారు. కార్య నిర్వాహక శాఖాధికారులు ఉత్పన్నమైన సమస్యలను తీర్చివ్యాయస్థానాల తక్కువ చేయబడినవి — సెక్షను 76, 76 (1)

12. భూమి తనఖా బ్యాంకులు : రైతులకు భూమి తనఖా బ్యాంకుల వ్యవహారానికి సంబంధించి భూమి తనఖా బ్యాంకుల చట్టం అలాగే అలే ఉండి. ఇప్పుడు ఈ చట్టం తాలూకు అన్ని అంశాలు కూడా ఈ కొత్త సహకార చట్టంలో చేర్చటం జరిగింది. సహకార సంఘాల నమోదు అంతా ఒకే చట్టం క్రిందకు రావటమని వచ్చు ఉద్దేశంలో ఇది ఇట్లా చేయబడింది. ఇందుల్లో సహకార సంఘాల చట్టం క్రమం ఉన్నదో. అట్టి రకాల సవరణలు — అప్పు రాయితీలు, మధ్యవర్తిత్వము, ఉమ్మడి ఆయుధ అప్పు నవరణలు — ఇట్లుండు ఈ చట్టమే అను పక్షిస్తుంది.

రాష్ట్రంలో ఇప్పుడు నాగార్జున సాగర్, కడెం మొదలైన ప్రాజెక్టులు ఇ. సి. కాలువ వార్త భూములు సాగును అందుకే చేయబడుతున్నాయి. ఇందువల్ల భూములను సాగులోకి తెచ్చేందుకు, భూమి అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులను సమకూర్చటంలో భూమి తనఖా బ్యాంకులు ప్రధానమైన పాత్రను నిర్వహించవలసి ఉన్నది. అంటే ఈ ప్రాజెక్టు ప్రాంతాలలో, ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో రైతులు అప్పులు మంజూరు చేయించుకోవటానికి అవసరమైన పత్రాలను చూపించలేక పోతున్నారు. ఇందువల్ల భూమి తనఖా బ్యాంకులు సంజూరు చేసే అప్పులకు తగిన హామీలు ఈ చట్టంలో ఉదహరించబడి ఉన్నాయి. అంతేగాక సర్టాల విషయమైన పరిశీలన విషయంలో ఆలస్యం జరగకుండా కూడా ఇందులో తగు బందోబస్తు చేయబడింది. అప్పులు తిరిగి తగ తిని సంబంధం చేయటానికి, ఆ అప్పులను రాబట్టటానికి కూడా ఇందులో ఏర్పాట్లు ఉన్నాయి. (85, 97, 98 వగైరా సెక్షన్లు.)

13. బాలాంతి పని : సహకార సంఘం వ్యవహారాలు ప్రభుత్వం నిమా క్రింద, ప్రజల నిమా క్రింద జరగవలసి ఉన్న ఆహార రాష్ట్ర ఎమ్మెల్యేగా చెప్పవలసిన పని లేదు. అందువల్ల ఈ సంఘంలో ప్రతి సభ్యుడికి సంఘం వ్యవహారాలు తెలుసుకోవలసిన అవశ్యకత ఉంది. ఇందు నిమిత్తం చట్టం నిబంధనలు, 'బై — లా' లను ఆడిట్ చేయబడిన అంశాలను, సభ్యుల జాబితాలను అందుబాటులో ఉంచే అధికారం సమకూర్చబడింది. సంఘంలో ఏ సభ్యునికి సంబంధించిన వ్యాపారపు పద్దులనైనా (బ్రాంచ్‌లన్నిటికి ఆ సభ్యుడు కొంత రుసుము చెల్లిస్తే అని సమకూర్చ వలసి ఉంటుందని చట్టంలో విధించ బడింది. ఈ రుసుం ఎంతో కూడా పేర్కొన బడింది. (సెక్షను 119.)

14. సిబ్బంది ప్రావిడెంటు ఫండ్: సహకార సంఘాల్లో పనిచేసే సిబ్బంది ప్రావిడెంటు ఫండ్ వ్యవహారం కూడా ముఖ్యమైనదే. ఈ విషయంలో ఈ సిబ్బంది యోగక్షేమాలను పరిరక్షించేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చట్టంలో చేయబడినాయి. ప్రతి సహకార సంఘంలోను ప్రావిడెంటు ఫండ్ ఏర్పాటు చేయాలని శాసనంచేయటంతో ఆగిపోక ఈ విధంగా ఏర్పాటు చేయబడిన ప్రావిడ

అన్ని రాష్ట్రాలు గరిష్ట ధరలు నిర్ణయించాలి

కాంగ్రెస్ కార్యవర్గం సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 19:

[illegible] ధరలు నిర్ణయించాలని కాంగ్రెస్ కార్యవర్గం అన్ని రాష్ట్రాలకు విజ్ఞప్తి చేసింది. ఈ పరిస్థితి అదుపులో వస్తున్నట్లు కన్పిస్తున్నదనీ, అయితే పండుగ సందర్భంలో [illegible] పెరుగుతాయనీ, న్యాయం. "అని కార్యవర్గం ఈ తీర్మానంలో పేర్కొన్నదని.

దాన్యాలను దొంగిలించి దాచుకున్నవారి విషయంలో ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలను ప్రజలు మనసారా బలపరచవలసిందని, సూచిస్తూ దొంగిలిస్తున్నవారు సోని ఆస్తులు లాభార్జనకోసం కృత్రిమంగా కొరతలను సృష్టిస్తున్న సంఘ దుర్మార్గులపై ఎటువంటి చర్యలు ప్రభుత్వం తీసుకున్నా దేశం ఆ చర్యకు మద్దతు నిలబడి గలదని ఒక మంచివిశ్వాసాన్ని కాంగ్రెస్ కార్యవర్గం ఈ తీర్మానంలో అభివ్యక్తం చేసింది.

కొరతనెంటనే ఆహారధాన్యాలు అధికంగా సరఫరా చేయడానికి ముందుకు వచ్చినందుకు అమెరికాప్రజలను, ప్రభుత్వాన్ని కాంగ్రెస్ కార్యవర్గం ఈ తీర్మానంలో అభినందించింది. కృతజ్ఞతలు తెల్పింది.

దేశంలో ఆహారధాన్యాల కొరతలో స్వల్పమైన కొరతలు నిర్మాణమవుతున్నప్పుడు, వర్తకులూ ఉత్పత్తిదారులూ గూడా పరుగులను బిగపట్టి పుంజడానికి ఉన్ముఖులవుతూ పుంటారని, ఇందువల్ల కొరత తీవ్రతరం అవుతూ పుంటుందని కార్యవర్గం తన యీ తీర్మానంలో పేర్కొన్నది. "ప్రధానమంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రులకు వ్రాసిన ఉత్తరంలో ఈ సమస్యను గురించి ప్రస్తావించి వున్నారు. తమ తమ వద్దవున్న నిల్వలను బహిరంగ పరచడానికి ఆయన వర్తకులకు రెండువారాలు వ్యవధి ఇచ్చారు. ఇప్పుడు ప్రభుత్వం ఈ విధంగా గడువు తర్వాతగూడా ధాన్యాన్ని దాచిపెట్టేవారిపై చర్య తీసుకోబోతున్నది. ప్రభుత్వంయొక్క ఈ కృతనిశ్చయత్వాన్ని కార్యవర్గం గమనించింది. కాబట్టి ఇక ప్రభుత్వం ఈ అక్రమ నిల్వదారులపై ఎటువంటిచర్య తీసుకున్నా, దేశంఆలా ప్రభుత్వం వెనక ఒక్కటిగా నిలుస్తుందని, ప్రభుత్వం చర్యలను మనసారా బలపరుస్తుందని కార్యవర్గం భావిస్తున్నదని అని ఈ తీర్మానంలో విశదం చేయబడింది.

"మద్రాసు, కేరళ, మైసూరు, ఆంధ్ర ప్రదేశ్ పశ్చిమ బెంగాల్ రాజస్థాన్ రాష్ట్రాలలో, టోకు, చిల్లర అమ్మకం స్థాయిలో వాస్తవికమైన గరిష్ట ధరలు నిర్ణయించబడినాయి. తతిమ్మా రాష్ట్రాలు ప్రభుత్వాలు కూడా ఇలాగే గరిష్టధరలు నిర్ణయించాలని కార్యవర్గం అభిప్రాయపడుతోంది. టోకు, చిల్లర అమ్మకం స్థాయిలోనూ, ఉత్పత్తిదారుల స్థాయిలోనూ న్యాయమైన లాభం మాత్రమే వచ్చే ధర నిర్ణయిస్తేనే ధాన్యం వ్యాపారంలో స్పెక్యులేటివ్ ధోరణిని అదుపు చేయడం సాధ్యమవుతుంది. నిర్ణయించిన ధరలను బచ్చిలుగా అమలు జరుపుతానని, రైతులు, వ్యాపారులకు తెలిపివేస్తే, ఎక్కువధర రాగలదనే ఆశతో ధాన్యం విడుదలకాకుండా తొక్కి పట్టాలన్న అభిలాష ఉండదు. కాబట్టి ధరలను త్వరగా నిర్ణయించడం, ధరలపద్ధతిని అతిక్రమించి నడిచేవారిపై తీవ్రవర్యు తీసుకోవడం అత్యవసరం, అలాగే రైతులు, వ్యాపారులు తమవద్ద ఉన్ననిల్వలు ప్రకటించేట్లు చేయడం, వారిలో ఎవరివద్ద ఎంత ఆహారధాన్యాలు ఉంచుకోవచ్చునో ఒక పద్ధతి నిర్ణయించడంకూడా అవసరం. అను మతించిన దానికన్నా మించి ఆహారధాన్యాలు నిల్వ ఉంచుకున్నవారిపై చర్యతీసుకోవాలి."

రోజురోజూ ప్రజలకు ఆహారధాన్యాల అవసరాన్ని తీర్చడానికి భారీఎత్తున దిగుమతి చేసుకోవడం పద్ధతికాదని కార్యవర్గం మరోమారు హెచ్చరిస్తోంది. దీర్ఘకాలికంగా మనపద్ధతి దేశంలో ఆహారోత్పత్తిని అధికం చేసేదిగానే ఉండాలని ఇందుకోసం, అధికోత్పత్తిని ప్రోత్సహించగలిగే ధరలను పంటలకు నిర్ణయించడం ముఖ్యం. రైతులకు గిట్టుబాటయ్యే ధరలను నిర్ణయించడానికి ప్రభుత్వం ప్రణాళికలోను, అధికారులలోనూ ఒక సంఘాన్ని నియమించింది. ఈ సంఘం నిర్ణయాలు పంటలకు త్వరగా ధరలు నిర్ణయించేందుకు దోహదకలిగిస్తే 64 నెమ్మదిగా 15 నాటికైనా అందగలదని కార్యవర్గం అనుకుంటోంది. వ్యవసాయోత్పత్తి ఇప్పుడు తెగ్గట్టడంలో చక్కలున్నవనంతి కార్యవర్గం గుర్తించింది.

ముద్రాసుకు గోధుమ సప్లయిలు హెచ్చింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 19: ముద్రాసు రాష్ట్రానికి గోధుమసప్లయిలు పెంచేందుకు కేంద్రప్రభుత్వం అంగీకరించింది.

మొదట్లో నెలకి కోటాలను 50 శాతానికి ఆ పిదప మళ్లీ 40 శాతానికి తగ్గించి వేశారు. ముద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం అహమదాబాద్ లో జరుగుతున్న కాంగ్రెస్ సమావేశంలో ఈ విషయమై ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రితో చర్చించారు. ఇందుకు అనుగుణంగా కేంద్ర ఆహారశాఖ అంగీకరించింది.

ఆహార సమస్య మహిళల సహకారం

శ్రీమతి ముకుల్ బనర్జీ హామీ

హైదరాబాద్, ఆగస్టు 19: ఆహారభారాన్ని కాంగ్రెస్ సంఘం మహిళా విభాగానికి చెందిన శ్రీమతి ముకుల్ బెనర్జీ నిన్న రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డిని కలుసుకుని రాజధానిలోని, రాష్ట్రంలోని ఆహారపరిస్థితిని చర్చించారు.

ఆహారపరిస్థితి క్లిష్టతరమైనదని ప్రభుత్వము తెలుసుకోవడానికి ఆర్థికంగా దొంగిలిస్తూ ఆహారం కొనడానికి ప్రయత్నిస్తున్న సంఘదుర్మార్గులపై ఎటువంటి చర్యలు ప్రభుత్వం తీసుకున్నా దేశం ఆ చర్యకు మద్దతు నిలబడి గలదని ఒక మంచివిశ్వాసాన్ని కాంగ్రెస్ కార్యవర్గం ఈ తీర్మానంలో అభివ్యక్తం చేసింది.

కొరతనెంటనే ఆహారధాన్యాలు అధికంగా సరఫరా చేయడానికి ముందుకు వచ్చినందుకు అమెరికాప్రజలను, ప్రభుత్వాన్ని కాంగ్రెస్ కార్యవర్గం ఈ తీర్మానంలో అభినందించింది. కృతజ్ఞతలు తెల్పింది.

దేశంలో ఆహారధాన్యాల కొరతలో స్వల్పమైన కొరతలు నిర్మాణమవుతున్నప్పుడు, వర్తకులూ ఉత్పత్తిదారులూ గూడా పరుగులను బిగపట్టి పుంజడానికి ఉన్ముఖులవుతూ పుంటారని, ఇందువల్ల కొరత తీవ్రతరం అవుతూ పుంటుందని కార్యవర్గం తన యీ తీర్మానంలో పేర్కొన్నది. "ప్రధానమంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రులకు వ్రాసిన ఉత్తరంలో ఈ సమస్యను గురించి ప్రస్తావించి వున్నారు. తమ తమ వద్దవున్న నిల్వలను బహిరంగ పరచడానికి ఆయన వర్తకులకు రెండువారాలు వ్యవధి ఇచ్చారు. ఇప్పుడు ప్రభుత్వం ఈ విధంగా గడువు తర్వాతగూడా ధాన్యాన్ని దాచిపెట్టేవారిపై చర్య తీసుకోబోతున్నది. ప్రభుత్వంయొక్క ఈ కృతనిశ్చయత్వాన్ని కార్యవర్గం గమనించింది. కాబట్టి ఇక ప్రభుత్వం ఈ అక్రమ నిల్వదారులపై ఎటువంటిచర్య తీసుకున్నా, దేశంఆలా ప్రభుత్వం వెనక ఒక్కటిగా నిలుస్తుందని, ప్రభుత్వం చర్యలను మనసారా బలపరుస్తుందని కార్యవర్గం భావిస్తున్నదని అని ఈ తీర్మానంలో విశదం చేయబడింది.

"మద్రాసు, కేరళ, మైసూరు, ఆంధ్ర ప్రదేశ్ పశ్చిమ బెంగాల్ రాజస్థాన్ రాష్ట్రాలలో, టోకు, చిల్లర అమ్మకం స్థాయిలో వాస్తవికమైన గరిష్ట ధరలు నిర్ణయించబడినాయి. తతిమ్మా రాష్ట్రాలు ప్రభుత్వాలు కూడా ఇలాగే గరిష్టధరలు నిర్ణయించాలని కార్యవర్గం అభిప్రాయపడుతోంది. టోకు, చిల్లర అమ్మకం స్థాయిలోనూ, ఉత్పత్తిదారుల స్థాయిలోనూ న్యాయమైన లాభం మాత్రమే వచ్చే ధర నిర్ణయిస్తేనే ధాన్యం వ్యాపారంలో స్పెక్యులేటివ్ ధోరణిని అదుపు చేయడం సాధ్యమవుతుంది. నిర్ణయించిన ధరలను బచ్చిలుగా అమలు జరుపుతానని, రైతులు, వ్యాపారులకు తెలిపివేస్తే, ఎక్కువధర రాగలదనే ఆశతో ధాన్యం విడుదలకాకుండా తొక్కి పట్టాలన్న అభిలాష ఉండదు. కాబట్టి ధరలను త్వరగా నిర్ణయించడం, ధరలపద్ధతిని అతిక్రమించి నడిచేవారిపై తీవ్రవర్యు తీసుకోవడం అత్యవసరం, అలాగే రైతులు, వ్యాపారులు తమవద్ద ఉన్ననిల్వలు ప్రకటించేట్లు చేయడం, వారిలో ఎవరివద్ద ఎంత ఆహారధాన్యాలు ఉంచుకోవచ్చునో ఒక పద్ధతి నిర్ణయించడంకూడా అవసరం. అను మతించిన దానికన్నా మించి ఆహారధాన్యాలు నిల్వ ఉంచుకున్నవారిపై చర్యతీసుకోవాలి."

రోజురోజూ ప్రజలకు ఆహారధాన్యాల అవసరాన్ని తీర్చడానికి భారీఎత్తున దిగుమతి చేసుకోవడం పద్ధతికాదని కార్యవర్గం మరోమారు హెచ్చరిస్తోంది. దీర్ఘకాలికంగా మనపద్ధతి దేశంలో ఆహారోత్పత్తిని అధికం చేసేదిగానే ఉండాలని ఇందుకోసం, అధికోత్పత్తిని ప్రోత్సహించగలిగే ధరలను పంటలకు నిర్ణయించడం ముఖ్యం. రైతులకు గిట్టుబాటయ్యే ధరలను నిర్ణయించడానికి ప్రభుత్వం ప్రణాళికలోను, అధికారులలోనూ ఒక సంఘాన్ని నియమించింది. ఈ సంఘం నిర్ణయాలు పంటలకు త్వరగా ధరలు నిర్ణయించేందుకు దోహదకలిగిస్తే 64 నెమ్మదిగా 15 నాటికైనా అందగలదని కార్యవర్గం అనుకుంటోంది. వ్యవసాయోత్పత్తి ఇప్పుడు తెగ్గట్టడంలో చక్కలున్నవనంతి కార్యవర్గం గుర్తించింది.



ఆగస్టు 13, 14 తేదీలలో న్యూఢిల్లీలో జరిగిన లఘుపరిశ్రమల మండలి సమావేశంలో కేంద్రపరిశ్రమలు, సప్లయిలశాఖమంత్రి శ్రీ హెచ్. సి. దాసప్ప (కుడినుంచి మూడవవారు) ప్రసంగించారు. భారీఇంజనీరింగ్‌మంత్రి శ్రీ జి. ఎస్. సింగ్ (కుడినుంచి రెండవవారు), ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోకమెహతాగూడా యీ సమావేశానికి హాజరైనారు.

లాహౌరులో కుంభవృష్టి

78 ఇళ్ళు కూలినందున 15 మందికిపైగా మృతి

రావల్పిండి, ఆగస్టు 19: లాహౌరులో వానలు నిరంతరంగా కురిసిన ఫలితంగా 78 ఇళ్ళు కూలిపోయాయి. తత్ఫలితంగా మరణించినవారు 15 మందికి తక్కువ ఉండరని, మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారని తెలుస్తున్నది.

లాహౌరు పట్టణంలోని పల్లపు ప్రాంతాలలో నడుములోతువరకు నీళ్ళు నిలబడిఉన్నాయి. 24 గంటలకన్నా తక్కువ వ్యవధిలో 8 అంగుళాల వర్షం కురిసింది. విద్యుచ్ఛక్తి సౌకర్యాలకు, సమాచార సౌకర్యాలకు అంతరాయం ఏర్పడింది.

బహు తక్కువమంది హాజరైన కారణంగా నిన్న ప్రభుత్వ కార్యాలయాలను మూసివేశారు.

ఆచార్య భావే ఆరోగ్యం

సేవాగ్ (వర్ధా), ఆగస్టు 19: ఆచార్య భావే తమకు చేసిన సుస్తీనుంచి బాగాకోలుకుంటున్నారు. ఇన్నాళ్ళ దినమం ఆయన ఉష్ణోగ్రత 97.6 డిగ్రీలుగా వుంది."పల్సు"రేటు నిమిషానికి 76 గా వుంది.

లడక్‌లో చైనీయులు

ఎత్తివేతకు చైనాసమ్మతి?

సింహళ పార్లమెంటులో ప్రధానమంత్రి కార్యదర్శి శ్రీ బండారనాయకే వెల్లడి

కొలంబో, ఆగస్టు 19: లడక్‌లోని నిస్సైనిక మండలంలో చైనా నెలకొల్పిన ఏడు చౌకీలను చైనా ఎత్తివేసి అక్కడినుంచి ఉపసంహరించుకోవచ్చని, ప్రధానమంత్రి సిరిమావోకు పార్లమెంటరీ కార్యదర్శియైన శ్రీ ఫెలిక్స్ బండారనాయకే నేడు పార్లమెంటులో వెల్లడించారు.

శ్రీమతిసిరిమావోబండారనాయకే ఈ సమస్యతో సంబంధంఉన్న పక్షాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లుకూడా శ్రీ ఫెలిక్స్ బండారనాయకే తెలియజేశారు.

భారతదేశంగూడా చైనాతోవున్న ఆన్ని తగాదాలను పరిష్కారంచేసుకోడానికి, నికరంగా పరిష్కారాన్ని చూపవచ్చునికూడా శ్రీ ఫెలిక్స్ బండారనాయకే అన్నారు.

సింహళ పార్లమెంటు దిగువసభలో రక్షణ, విదేశాంగవ్యవహారాలపై చర్చకు సమాధానం ఇస్తూ శ్రీ బండారనాయకే కొలంబో ప్రతిపాదనలకు సంబంధించిన వరమానపరిస్థితిని, చరిత్రను వివరించారు. భారతపూర్వప్రధాని శ్రీ నెహ్రూ భారత పార్లమెంటులోచేసివున్న వివరి రెండుప్రసంగాలను గూర్చి శ్రీ బండారనాయకే ఈ సందర్భంలో "ప్రస్తావించి" ఆ ప్రసంగాలలో ఒక కొత్త వైఖరి, ఒక కొత్తమార్పు ప్రత్యేకం అయినాయి. చైనాతో వివాదానికి సంబంధించి కొంతవరకు మెత్తని వైఖరిని అనుసరించడానికి ఆ ప్రసంగాలలో కొంతటి సంసిద్ధత ప్రకటింపబడింది" అన్నారు.

ఆ తర్వాత శ్రీ బండారనాయకే, సింహళంలో ప్రధాని శ్రీమతి సిరిమావోకు, చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్ లేకు జరిగినమంతా వివరించారు. ఈ సందర్భంలో చైనా-భారత్ వివాదానికి సంబంధించి అనేక మార్గాలనుగురించి వారు చర్చించారన్నారు. ఆయన ఇంకా ఇట్లా అన్నారు.

"ఇప్పుడు రెండురాజ్యాలు ఏయేవిషయాలను గూర్చి చర్చించుకోవలసి వుంటుందో, అందుకు సంబంధించిన ప్రధానసూత్రాలు నిర్ధారితం కావడం ముఖ్యం అని నా భావం. కొంలంబో ప్రతిపాదనలు ఏర్పాటుచేయబడుతున్నప్పుడు, ప్రధానమైన విషయం యుద్ధవిరమణకు సంబంధించిందే, అది విజయం కాకుండా చూడడానికి సంబంధించిందే. అయితే ఇప్పుడు అయుద్ధవిరమణ భంగపాటు లేకుండా కొనసాగుతున్నది. ఇందుకు కొలంబో ప్రతిపాదనలకన్నా, ఆ అనంతరం ఉభయదేశాలు కొనసాగించిన సైనికోప సంహారంవల్ల అది బలపడింది. ఉద్రేకస్థితి తగ్గింది. తిరిగి యుద్ధం ఉద్భవించబడకుండా కొలంబో ప్రతిపాదనలు చేయబడ్డాయి. అంతవరకు ఆ ప్రతిపాదనలు చరితార్థం అయినాయి ఇప్పుడు పరిష్కారాల వ్యవహారాన్ని గురించే మందనాలు జరగవలసివున్నాయి.

"ఇందుకు సంబంధించి ప్రధాని శ్రీమతి బండారనాయకే తగు ప్రతిపాదనలు ఉభయ దేశాలూ పరిశీలిస్తూనే వున్నారు. త్వరలోనే తిరిగి భారత్, చైనాలమధ్య యథాపూర్వమైన సత్సంబంధాలు ఏర్పడగలవని ఆశిస్తున్నాను."

సింహళ భారతీయుల సమస్యను గురించి మాట్లాడుతూ "యిలోలో జరగనున్న నిబంధరాజ్యాల అధినాయక సమావేశంనుండి తిరిగి వచ్చేప్పుడు ప్రధాని శ్రీమతి సిరిమావో ఢిల్లీలో దిగివస్తారని, అప్పుడు భారతప్రధాని శ్రీ శాస్త్రితో ఈ సమస్యను గురించి చర్చిస్తారని శ్రీ ఫెలిక్స్ బండారనాయకే చెప్పారు.

నాగభూషిలో కాల్పుల విరమణ

ఆరంభంలో ఒకనెల రోజులు మాత్రమే అమలు

షిల్లాంగ్, ఆగస్టు 19: ప్రభుత్వానికి అజ్ఞాతవాసంలోవున్న నాగవిద్రోహులకు మధ్యగల ఒప్పందం ప్రకారం నాగాలాండ్ అంతటా మణిపూర్‌లో కొన్ని భాగాలలో సెప్టెంబర్ 6 నుంచి కాల్పుల విరమణ అమలులోకి వస్తుందనీ ఆరంభంలో ఆ రోజునుంచీ ఒక నెల రోజులపాటుమాత్రమే ఈ ఒప్పందం అమలులో ఉంటుందని.

నాగాలాండ్ గవర్నర్ విష్ణుసోహాయ్ శాంతి సంధానికి వ్రాసినలేఖలో ఒప్పందానికి సంబంధించిన షరతులు వివరించారు.

అజ్ఞాతవాసంలోని నాగనాయకులతో సంప్రదింపులకు భారతప్రభుత్వం ప్రతినిధులను పంపుతుందని నాగప్రముఖ ప్రతినిధులు కూడా ఈ చర్చలలో పాల్గొంటారని శ్రీ సాహే ఈ లేఖలో పేర్కొన్నారు.

ఒప్పందం అమలులో ఉన్నంతకాలమూ, ప్రభుత్వము, అజ్ఞాతవాసంలోని నాగులు పోరాటంచర్యలు నిలిపివేస్తారు.

కాల్పుల విరమణ ఒప్పందం షరతులను అజ్ఞాతవాసులు తప్పక ముస్సరు నాయకులు జపీలీహులీప్, బిసెటోమిదన్, యోనిటోలు ఆమోదించారు.

ప్రభుత్వానికి, అజ్ఞాతవాసంలోని నాగ నాయకులకు మధ్య సంప్రతింపులు జరిగేందుకు వీలు కల్పించడమే కాల్పుల విరమణ ఒప్పందం ఉద్దేశ్యమని, ఈ లేఖలో వివరించబడింది. శాంతిసంప్రదింపులు ఏతేదీన ప్రారంభమవాల్సిందీ చర్చిస్తున్నారు. కాని సెప్టెంబర్ 10 ఆ ప్రాంతాల ప్రారంభం కావచ్చని తేలుస్తోంది.

కాల్పుల విరమణ ఒప్పందం అమలులో ఉన్నంతకాలము, చాటున ఉండి కాల్చడం, పొంచిఉండి మీదపడటం, బలవంతంగా దోచుకోవడం. విద్రోహచర్యలకు మందిని సమీకరించడం, రక్షకబలాలపైనా పట్టణాలపైనా, పరిపాలనా కేంద్రాలపైనా దాడి చేయడం, కాల్పులు సాగించడం, మొదలైన ఏమీ చేయబోమని నాగవిద్రోహులు ఒప్పందంలోని షరతులప్రకారం అంగీకరించారు. అలాగే పట్టణాలలోగాని పరిపాలనా కేంద్రాలలోగాని, లేదా రక్షణబలాలచౌకీలుఉన్నప్రాంతాలలోగాని, ఆయుధాలు పుచ్చుకుని, యూనిఫారం ధరించి తిరుగబోమని, రక్షణబలాల చౌకీకి వెయ్యి గజాలలోపు వెళ్లమని నూట ఇచ్చారు.

అవినీతి నిర్మూలనలో భారత్ సేవక సమాజ్

ప్రధాన కార్యకర్తల సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 18: అవినీతి నిర్మూలనలో భారత్ సేవక్ సమాజంపాత్రను గూర్చి చర్చించడానికాను భారత్ సేవక్ సమాజ్ ప్రధాన కార్యకర్తలు ఆగస్టు 20, 21, 22 తేదీలలో రాజేంద్రనగర్‌లోని ఓరిం టేషన్ ట్రయినింగ్ భవనాల్లో సమావేశమవుతున్నారు.

కేంద్ర ఉపమంత్రులు శ్రీ యల్. యన్. మిశ్రా, శ్రీ అహమ్మద్ మొహియుద్దీన్ యీ సమావేశానికి హాజరవుతారు.

శ్రీ యం. నరసింగరావు అధ్యక్షతను జరిగే ఈ సమావేశంలో సంయుక్త సదాచార సమితిని పటిష్టంచేయడానికి వీలుగా రాష్ట్రములో భారత్ సేవక్ సమాజ్ కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరణచేసే విషయాన్ని పరిశీలిస్తారు.

తహశీల్ కచేరీముందు నిరాహార దీక్ష

హైదరాబాద్, ఆగస్టు 19: మాజీశాసనసభ్యుడు శ్రీ బసవామాదయ్య బోగిపేట తహశీల్ కచేరీముందు ఆగస్టు 13 వ తేదీన ప్రారంభించిన నిరాహారదీక్షను కొనసాగిస్తున్నారు.

విశిష్టమైన బ్యాంకింగ్ వ్యవస్థ ఆవశ్యకత

చంద్రారెడ్డి ఉద్ఘాటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 17: దేశ ఆర్థికాభివృద్ధితో, తత్ఫలితంగా దేశ సంపద పెరగడంకన్నా సోషిగా నడిచే బ్యాంకింగ్ వ్యవస్థ అవసరమని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి ఉద్ఘాటించారు.

ఆయన నిన్న చిక్కడపల్లిలో ఆంధ్రా బ్యాంకు 96 వ బ్రాంచిని ప్రారంభోత్సవం జరిపారు.

ఏ బ్యాంకు విస్తరణ కార్యకలాపాలకైనా ప్రజాసేవే ఆశయంగా ఉండాలని శ్రీ చంద్రారెడ్డి అన్నారు. ప్రజలకు బ్యాంకులపట్ల ఆదరణ పెరుగుతున్నందుకు సంతోషిస్తూనామని, ఇది అర్థికాభ్యుదయానికి సాయపడుతుందని ఆయన చెప్పారు.

బ్యాంకులు గ్రామీణ ప్రాంతాలపట్ల, ముఖ్యంగా వ్యవసాయం ముఖ్యవృత్తిగాఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలపట్ల ఎక్కువ శ్రద్ధను చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సారంభంలో ఆంధ్రా బ్యాంకు ఉపాధ్యక్షుడు శ్రీ రామాచార్ ప్రధాన వ్యాయకర్తను అభ్యర్థించారు. ఆంధ్రా బ్యాంకు కార్య కలాపాలను వివరించారు. జనరల్ మేనేజరు శ్రీ టి. ఆర్. భగవతి వందన సమర్పణ కావించారు.

సమితి శాంతిరక్షణ కార్యకలాపాల ఖర్చులు

రష్యా బకాయి సమస్య: థాంట్ చక్రవర్తి చర్చలు

సమితి కార్యాలయం, ఆగస్టు 19: ప్రపంచ రాజ్యసమితి భారతదేశ స్థిర ప్రతినిధి టి. ఎన్. చక్రవర్తి నిన్న ప్రధాన కార్యదర్శి ఉథాంటు లు కొని సమితిశాంతిరక్షణ కార్యకలాపాల ఖర్చులు, పాలితాలకు బకాయిలు, సమితి ప్రణాళికలోని 19-వ ప్రకరణాన్ని అవలంబించి పెట్టటం మొదలైన అంశాలను చర్చించారు.

నీరి సమావేశం ముప్పావుగంటసేపు జరిగింది. 'జవాహర్‌లాల్ నెహ్రూకు జోహార్' అని భారతదేశంలో ప్రముఖమైన ఒక గ్రంథాన్ని శ్రీ చక్రవర్తి ఈ సమావేశంలో ఉథాంట్‌కు బహూకరించారు.

ఈ ఖర్చులో తమవంతును ఇవ్వటానికి రష్యా ప్రభృతిదేశాలు నిరాకరించుతున్న సంగతి తెలిసిందే ముఖ్యంగా సివిలియన్ ఆపరేషన్స్ నిర్వహించవలసిన బకాయి మొత్తం ఇలా వస్తున్నాయి. సమితి ప్రారంభదినాలలోని 19-వ ప్రకరణంకింద సమ్యక్సమితికి సభలో ఓటింగు హక్కును తొలగించవలసిన పరిస్థితి ఏర్పడింది.

అంత బకాయిపడిన దేశానికి ఆ హక్కు ఆ ప్రకరణం ప్రకారం దానంతట అదే తొలగిపోతుందని అమెరికా వాదిస్తున్నది.

ఆ ఖర్చులు తమవంతుకు ఇవ్వటానికి రష్యా సిద్ధంగా లేదని, ఆ ప్రకరణంక్రింద నీటుతీసుకోవటం అటూ వస్తే తాను సమితినుంచే వైదొలగుతానని రష్యా అంటున్నది.

విజయవాడలో రైల్వే సిబ్బందికి 342 ఇళ్లు

నిర్మించదలచినట్లు చోప్రా వివరణ: రైల్వేఇన్ సిట్యూట్ విస్తరణకు శంకుస్థాపన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 19: విజయవాడపట్టణంలో రైల్వే సిబ్బందికోసం 342 ఇళ్ళు నిర్మించడానికి ప్రణాళిక జరిగినదని డివిజనల్ మేనేజరింటెండెంట్ శ్రీ పి. ఆర్. చోప్రా వెల్లడించారు.

విజయవాడ ఇప్పుడు రైల్వే ఇన్స్టిట్యూట్ విస్తరణ కార్యక్రమం త్వరలో నిర్మాణాలకు దక్షిణ రైల్వేప్రధాన ఇంజనీరు, శ్రీ యస్. రామమూర్తి శంకుస్థాపనచేశారు. ఈ సందర్భంగా అతిథులను స్వాగతంపలుకుతూ రైల్వేసిబ్బంది క్వార్టర్స్‌కు గాను కేటాయించబడ్డ 96 ఇళ్లలో పనే ఏడాదికిగాను యీ డివిజనుకు రు 45 ఇళ్లు కేటాయించడమైనదనీ, విజయవాడపట్టణంలో రైల్వే సిబ్బందికిగాను 342 ఇళ్ళు (క్వార్టర్స్) నిర్మించడానికి ప్రతిపాదనజరిగినదనీ శ్రీ చోప్రా చెప్పారు. విజయవాడ డివిజన్‌లోని మూడు మాధ్యమిక పాఠశాలలను హైస్కూళ్ళుగా చేసేందుకు కృషిజరుగుతున్నదనికూడా ఆయన చెప్పారు. రైల్వే ఇన్స్టిట్యూట్ విస్తరణకు, ఇన్స్టిట్యూట్ చేరు మార్పులకుగాను రు 95 వేలు ఖర్చవుతుందని అంచనా.

డిప్యూటీ సి ఇంజనీరు (నిర్మాణవిభాగం) శ్రీ జె. హనీప్ సభకు అధ్యక్షతవహించారు. చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు శ్రీ రాజగోపాలన్, శ్రీ ఎ. వి. కె, చైతన్యగారు ఉపన్యసించారు. ఇన్స్టిట్యూట్ యూజమాన్య వర్గాధ్యక్షుడు శ్రీ జె. జె. రావు వందనసమర్పణచేశారు.

ఉత్తరప్రదేశ్‌లో ఆహార ఆందోళన

అల్లాబాదు, ఆగస్టు 18: యు. పి. లో ఆహారసమస్యకు సంబంధించిన ఆందోళన అల్లాబాద్‌లోనేగాక, కాశీలో, లక్నోలో, కాన్పూర్‌లో, గోరఖ్‌పూర్‌లో గూడా జరిగింది.

అల్లాబాదులో జనం ఒకచోట పోలీసులపై రాళ్ళు రువ్వారు. ఈ సందర్భంగా ఒక డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంటుకు, హోంగార్డ్ కంపెనీ కమాండర్‌కు, సబ్-ఇన్‌స్పెక్టర్‌కు, ముగ్గురు కాన్‌స్టేబుళ్ళకు దెబ్బలు తగిలినట్లు జిల్లామేజిస్ట్రేటు ప్రకటించారు.

ఈ సందర్భంగా పోలీసులు 93 మందిఅరెస్టు చేశారు.

అల్లాబాదులో జరిగిన లాటీఛార్జి వల్లగాని, రాళ్లు రువ్వడంవల్లగాని మొత్తం 24 మంది క్షతగాత్రులైనారు. ఒకచోట జనం ఒక రెస్టారెంటును దోచుకున్నారు. వళ్ళ దుకాణాలు దోచుకున్నారు. ప్రభుత్వ రవాణా బస్సును పాడుచేశారు.

మలయాకోస్తాలో గస్తీ కాపలా హెచ్చింపు

గాలింపు చర్యలలో ఇద్దరు ఇండోనీసియన్ సైనికులు హతం

కౌలాలంపూర్, ఆగస్టు 19: మలాయా సైబుతీ కోస్తాలో దిగిన ఇండోనీషియా సైనికులకై గాలింపు ఇంకా జరుగుతున్నది. నిన్న మధ్యాహ్నంవరకూ ఇద్దరు ఇండోనీషియన్ సైనికులు మరణించటం, 16 గురు పట్టుబడటం జరిగింది.

కోస్తాఅంతటా కాపలా, గస్తీ ఎక్కువగా చేయబడింది.

నిన్న సాయంత్రంవరకూ ఇండోనీషియను కొత్తగా దిగే సూచనలేమీ కనిపించలేదు. పాంటియాన్ జిల్లాలో కర్ఫ్యూ పొడిగించారు.

మొత్తంమీద మొన్న చటాలున చెలరేగిన లవేలోద్రేకాలు నిన్నటికే సర్దుమణిగాయి. ప్రధాని తుంకు అబ్దుల్ రహ్మాన్ పరిస్థితి నీరుంత తీవ్రంగా లేదనటం ఇందుకు దోహదమయింది.

ఇప్పుడు ఇండోనీషియా ఎత్తుల గురించి ఆలోచన ప్రారంభమైంది. మలేషియా ప్రధాన వార్తాకోర్పాలం ఈనెల 31 న జరుగనున్నదనీ కాబట్టి ఆ సమయంలో క్షుద్ర అలజడి రేగింపాలని డాక్టర్ సుబర్నో తలిచివుంటారనీ, ఇటువంటిదేదో సమ్యక్సమితి ఆమోదించటానికి వున్నదనీ ప్రధానమంత్రి టన్మాన్ అన్నారు.

అయన బోర్నియోలో పోరాటాలు జరుగుతున్న అటవీ ప్రాంతాలలో పర్యటనను ఆపు చేసుకొని రాంచి ఇక్కడికి వచ్చారు.

పశ్చిమ జరియన్ విషయంలో అనుసరించిన పద్ధతిని మలేషియా విషయంలోనూ డాక్టర్ సుబర్నో అనుసరిస్తున్నాడనీ, అందరే ఫ్యాక్టర్ అయిన ఆటను పాడనీ పరిశీలకులు అంటున్నారు. ఇండోనీషియా స్వాతంత్ర్య దినోత్సవమైనందు 'వర్షలు' ప్రారంభంకావటం, జనవరి 1.వ తదుపరగా పెట్టటం దగ్గర నుంచి అన్నీ అట్లాగే వున్నవని వారు అంటున్నారు. అయితే మలేషియాపై ఇండోనీషియా ప్రారంభించిన 'ఎదుర్కోలు'లో ఒక ప్రధాన కుట్రం మొన్నప్రకటించిన దనేమ్మారం నిశ్చయమని వారి అభిప్రాయం.

డాక్టర్ సుబర్నోకు ఉద్యోగాన్ని కోరి తెచ్చుకొన్న సి. పిదుకు వచ్చిందిరా బాబూ అనిపించగల అది పద అలజడి మలేషియా ప్రముఖనాయకు లొకరు అన్నారు.

హ్యూలెట్స్ మిక్స్చర్

వాడి త్వరగా నివారణను పొందండి

ఎడతెరిపిలేని పని మరియు చింత జీర్ణశక్తిని చెడగొట్టి అకలిని పోగొట్టి మందకొడితనాన్ని కలిగిస్తాయి. హ్యూలెట్స్ మిక్స్చర్ అతిత్వరగా నివారణను కలిగించును. కడుపులో ఇది రక్షణ పూరగా పర్యవసిస్తుంది. దాన్ కలిగితే అన్ని రసమంతా నరికపరచి తిన్న ఆహారము జీర్ణించుటకు ఉపకరించును. హ్యూలెట్

నిర్ణీతధరకన్నా చౌకగా బియ్యం విక్రయం

చౌకడిపోల సలహాసంఘం, మిల్లుయజమానుల సంసిద్ధత

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, ఆగస్టు 19: ప్రభుత్వము అనుమతిస్తే, ఫెడరేషన్ తరపున ధాన్యం కొని, మరబట్టి కిలోబియ్యం 64 పైసలకే అమ్ముటకు సంసిద్ధతను తెలియబరుస్తూ, స్థానిక చౌకబియ్యపు దుకాణాల సలహా సంఘసమావేశం తీర్మానించింది.

గత శనివారం శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన పై సమావేశానికి హాజరైన కొందరు బియ్యపుమిల్లుల యజమానులుకూడా కిలో 64 పైసలకే బియ్యం అమ్మడానికి తమ సంసిద్ధతను వెల్లడించారు.

ప్రభుత్వము నిర్ణయించిన ధర కిలో 1 రు 56 పైసలు.

ప్రస్తుతము చౌక బియ్యం దుకాణాలకు అవంతపురంవల్లా తిమ్మనపర నుండి రావలసిన బియ్యం రావడంలో, రవాణా సౌకర్యములు లేక చాలా ఆలస్యము జరుగుతున్నది. గనుక ప్రభుత్వము ఈ బియ్యాన్ని లారీలమీద తెచ్చుకునేందుకు అనుమతించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశము తీర్మానించింది.

పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లిగూడెం, భీమవరంలలో కేంద్రప్రభుత్వం తాలూకు విల్వపున్న నుమారు 2 లక్షల బస్తాల బియ్యాన్ని యీ జిల్లానుండి తరలించకుండా జిల్లాప్రజల ఉపయోగము నిమిత్తము వుంచవలసిందని కోరుతూ పై సమావేశము తీర్మానించింది.

మద్రాస్‌లో సబ్‌వేల నిర్మాణం

కార్పరేషన్ కార్యక్రమం

మద్రాస్, ఆగస్టు 19: అయనవరంలోని దొరైస్వామిరోడ్డు, లెవల్‌క్రాసింగ్ దగ్గర, హారోడ్ జంక్షన్ దగ్గర రెండు సబ్‌వేలను నిర్మించనున్నారు. మొదటి నిర్మాణమునకు రు 8 లక్షలు, రెండవ నిర్మాణమునకు 18 లక్షలు ఖర్చు అంచనావేశారు. దొరైస్వామిరోడ్డు దగ్గర సబ్‌వే నిర్మాణానికి అవసరమైన స్థలార్జనకు చర్యలు ప్రారంభమైనాయి. వచ్చే సంవత్సరం మధ్యలో నిర్మాణం పూర్తి అవుతుంది.

మద్రాస్ ప్రభుత్వ రవాణాశాఖవారు త్రీవీయ ప్రణాళిక కాలంలో ఏడు సబ్‌వేలను నిర్మించదలచారు. వీటిలో హైకోర్టు లెవల్‌క్రాసింగ్‌వద్ద నిర్మాణం జరుగుతోంది. మిగిలినవి సెంట్రల్‌స్టేషన్, పార్కుస్టేషన్, రౌండ్‌తాణా, యల్. బి. సి, సౌజండ్ లైట్సు మార్కెట్ మెరీనాలలో నిర్మిస్తారు.

తాడేపల్లి గూడెంలో గరికసన్నాలకు గిరాకీ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 18: తాడేపల్లిగూడెంలో బియ్యంధర ఇంకా హెచ్చుగానే ఉన్నదని, సరిగా తనిఖీచేసే వారెవరూలేక అక్కడ్కళ్లు మైనూరుకు, ఉప్పుడుబియ్యం కేరళకు పంపివేయబడుతున్నదని తెలుస్తున్నది.

ప్రభుత్వం నిర్ణయించిన హెచ్చుధరల వల్ల, బియ్యం మిల్లర్లు 'గరికసన్నాల'ను అక్కడ్కళ్లతో కలుపుతారు కాబట్టి, వినిమయదార్లు ఎక్కువగా 'గరికసన్నాలు' కొంటున్నారు. అందువల్ల 'గరికసన్నాలు' ధాన్యధర పెరిగింది.

ప్రపంచశాంతి మహాసభ

న్యూఢిల్లీ, ఆగస్టు 18: ప్రపంచశాంతి సహకార మహాసభ న్యూఢిల్లీలో శ్రీ జవహర్‌లాల్ పుట్టినరోజు వందుగనాడు జరుగుతుంది, శ్రీ కృష్ణమీనన్ అధ్యక్షతను సమావేశమై ఇందుకు సంబంధించిన సన్నాహ సంఘం ఈ నిర్ణయంచేసింది.

మంత్రి డా॥ చెన్నారెడ్డికి బొంబాయిలో సన్మానం

బొంబాయి, ఆగస్టు 17: బొంబాయి ఆంధ్రమహాసభ, ఆంధ్రవిద్యా సంస్థలవారు ఈ నెల 8 వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖ మంత్రి డా. ఎం. చెన్నారెడ్డిని సన్మానించారు. శ్రీ వి.ఆర్. స్వామి మంత్రి గార్కి స్వాగతం చెప్పారు. మంత్రి డా. చెన్నారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సేకరించదలచిన రు. 11 కోట్ల అప్పు విషయంలో బొంబాయిలోని వాణిజ్య వేత్తలతో సంప్రతించుటకు వచ్చానని చెప్పారు.



షేక్స్‌పియర్ వాలుగన శతజయంతి సందర్భంగా బెంగుళూరులో జరిగిన ఉత్సవంలో ముగింపు ఉపన్యాసం చేయడానికి వస్తున్న మైసూరు గవర్నర్ శ్రీ శ్రీనగేశ్‌ను చిత్రంలో చూడవచ్చు.

ఉత్పత్తిఖర్చు, పనికాలాన్ని బట్టి ఆహారధాన్యాల ధర నిర్ణయం

--పి. సి. సి. అధ్యక్షుని సూచన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 17: ఆహారధాన్యాల ఉత్పత్తి ఖర్చులను, ఉత్పత్తికి కృషి చేయవలసిన పనిగంటలను బట్టి ధరలను నిర్ణయించాలనీ, అప్పుడే రైతుకు గిట్టుబాటు ధర ఏర్పాటుచేయడానికి సాధ్యపడుతుందనీ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి ప్రభుత్వానికి సూచించారు.

రైతుకు సరియైన ధర ఏర్పాటు ఆవశ్యకతను ఆయన వివరిస్తూ ఇలా పేర్కొన్నారు: "ఉత్పత్తిదారుకు అధికోత్పత్తికి చేస్తున్న సౌకర్యాలు ఏమిటి? నేడు రైతులు అనేక విధాల ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు. రైతు పరిస్థితి చాలా తమాషాగా ఉంది. కష్టానికిగల ఆదాయంలేదు. వ్యవసాయంపై కూలి అయినా గిట్టడంలేదు. భూమిని అభివృద్ధి చేదామంటే, అతనికి పెట్టుబడి ఎక్కడిది? గిట్టుబాటు ధర అందినంతవరకు ధాన్యం రైతు నిల్వచేస్తే తప్పా? ప్రతి వృత్తికీ న్యాయం కలగాలి. ఉత్పత్తి ఖర్చులతోపాటు పని గంటలనుకూడ లెక్కవేసి, ధరలను నిర్ణయించాలి. దీర్ఘకాల ప్రణాళికను వేసుకొని పంటలను అభివృద్ధిచేయాలి. అయితే ప్రస్తుత ఆహార సమస్యదృష్ట్యా కొన్ని స్వల్పకాలిక పథకాలను చేపట్టాలి. ఐదువీళ్లకు ధాన్యం కొనే డబ్బును స్వల్ప వ్యవధి కార్యక్రమాలకు వినియోగిస్తే సమస్య ఉండదు. కాని కేంద్రం వినలేదు.

పంపిణీలో లోపాలు

"పైగా పంపిణీలో లోపాలున్నాయి. అసలు ఏ పట్టణంలో ఎంత బియ్యంకావాలి. అనే విషయమైన స్పష్టమైన నిర్ణయం లేదు. ఉదాహరణకుచూస్తే ఈ పట్టణంలో చౌక దుకాణాలకు ఇచ్చే ధాన్యం పంపిణీ సక్రమంగా జరుగుతున్నదా? ఇది చెప్పే వీలులేదు. అంటే ఏ కార్యాన్ని అడిగినా తూచి తప్పు లేదంటారు. అలా ఉంది నేటి ఆఫీసర్ల పరిస్థితి. వారికిగల రక్షణ సాధారణ ప్రజకు లేదు.

"నేటి ఆహార సమస్య ప్రకృతిసిద్ధమైనదికాదు. అవాంతరాలన్నీ సృష్టించబడిన సమస్య. దీని నిజస్వరూపాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు వెల్లడించాలి. అయితే ప్రభుత్వం జాగత్తగానే వ్యవహరిస్తోంది. కాని కాంగ్రెస్‌వాదులు బాధ్యతను ప్రభుత్వంపై విడచి ఉండరాదు."

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సిద్ధారెడ్డి ఆహార పరిస్థితిని సమీక్షలు పరిష్కారం చేయలేనంటూ పట్టణాలలో పెద్ద పూరేగింపులు, సభలు జరిపినంతలో ఫలితం పూజ్యమనీ, అందువల్ల కాంగ్రెసువారు గ్రామాలలో రైతులకు అధికోత్పత్తిని గురించి ప్రబోధంచేయాలనీ అన్నారు.

తొలుత పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి.ఎస్. రాజు స్వాగతం చెప్పారు.

కాంగ్రెసు కార్యకర్తలకు శ్రీ సిద్ధారెడ్డి హెచ్చరిక

సజాసామ్యం, సోషలిదజం అంటే అర్థం తెలిసే మనుషులు కాంగ్రెస్ సంస్థ నిర్వహణను చేపట్టాలిగాని బాధ్యతారహితంగా ఉండే వారి చేతుల్లో సంస్థ ఉండరాదని ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సీలం సిద్ధారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలను హెచ్చరించారు. దేశంలో విజాయుతీ రావాలనీ, కాంగ్రెసువాదులలో ఇది చాలా ముఖ్యమనీ, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి అన్నారు. కాంగ్రెస్‌పార్టీలో చేరడానికి స్వార్థపరత్వం చాలామందికు కారణంగా కనిపిస్తున్నదని రాష్ట్ర ఖాదీ గ్రామోద్యోగ బోర్డు అధ్యక్షుడు శ్రీ అనగాని భగవంతరావు అన్నారు.

నిన్న సాయంకాలం ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ సిద్ధారెడ్డి ఇలా అన్నారు: "దేశంలో కాని, నాయకత్వంలోకాని ప్రపంచంలో మనం ఏ దేశానికి తీసిపోము. కాని మనపై అనేక విమర్శలు ఉన్నాయి. కొన్నిసార్లు గొరంతలను కొండంతలను చేస్తున్నారు. అయితే మనలో ఆత్మ విమర్శ ముఖ్యం. ఏకోభులు మనము. మిమగ్నిమూన్నారన్న రోజులు పోయాయి. నేడు కాంగ్రెస్ బాధ్యతలను వదిలితే, దేశంలో మరోపార్టీ లేదు. అందుచేత అపవాదు రాకుండా దేశాన్ని ముందుకు తీసుకునిపోయే బాధ్యత పెరిగింది. ప్రజాసామ్య సోషలిజం లక్ష్యంలో ప్రభుత్వం చేస్తున్నది నేడు మన ఒక్క దేశంలోనే. శ్రీ నెహ్రూ ఉండగా కాంగ్రెసువాదులు అశ్రద్ధచూపినా సాగింది కాని నేడది సాగదు".

మాజీ మంత్రి శ్రీ భగవంతరావు మాట్లాడుతూ ఇలా అన్నారు: "నేడు, ప్రజలకు కాంగ్రెసుపార్టీకి బంధం ఏమిటి? ప్రభుత్వాన్ని నడుపుతున్నది కాంగ్రెసు కనుక ఈపార్టీకి జూరంగాఉంటే మన పనులు జరగవన్న భీతి ఉంది, పార్టీని కౌగిలించుకొంటున్నారన్న సందేహం వాకుపుంది. కాంగ్రెస్‌తప్ప వేరు పార్టీ బలంగా ప్రజలను సమీకరించుకొనే పార్టీ లేనందునను, గట్టం అరంలేక కాంగ్రెస్‌లో ఉంటున్నారేమో నన్న భయంకూడ వారు లేకపోలేదు.

"నెహ్రూ విధానాలు, అనుమాన పడ్డవారు మనలో లేకపోలేదు. ప్రజాసామ్యానికీ, సోషలిజానికీ అర్థం చెప్పడం—ఆందులోనూ విజయవాడలో— సాహసం. కాంగ్రెస్ వాదులలో మానసిక సూర్యులు అవసరం. పార్టీని అంటిపెట్టుకుని ఉండాలంటే, సభ్యులకు పార్టీలో విశ్వాసం అయినా, ఉండాలి. స్వార్థం అయినా ఉండాలి. పార్టీని కట్టుబాటు చేయడానికి వీటివెనుక ఏదీ కనిపించడంలేదు. కాంగ్రెసు కార్యకర్తలలో ఇదీ, అదీ ఉండని చెప్పడంలో నాకు విశ్వాసం లేదు.

"మంత్రులది చాలా చిక్కు పద్ధతి. వారు అసమ ఉద్యోగిని సమ్మాలా? కార్యకర్తలను సమ్మాలా? కార్యకర్తలు పోయైనా త్రోవ చూపకపోతే మంత్రులు తప్పు చేయవచ్చు."

మార్కుల చదువులు: తిమ్మారెడ్డి వ్యాఖ్య

"పూర్వం చదువులకు పెద్దనుపయోగం కుర్యాది, సామాన్యులయెడ కనికరం వచ్చేది. కాని నేటి చదువులు వచ్చాక అధ్వాన్న పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడున్నది మార్కుల చదువు తప్ప ఏదీకాదు. నేటి విద్యార్థుల తీరును పరిశీలిస్తే— మన దేశాన్ని ఉద్ధరించే భావి భారత వీరులా? దేశాన్ని ఆక్రమించే వారా? అనిపిస్తోంది. ఇందుకు అధ్యాపకుల బాధ్యతకూడ చాల ఉందనిపిస్తోంది. ఎక్కడయినా తెలివైన విద్యార్థులున్నారంటే అది ఇంట సాంప్రదాయమో, అక్కడ్కుడా మంచి ఉపాధ్యాయులు ఉండడంవల్ల మాత్రమే. కాని మొత్తంమీద పరిస్థితి చాలా నిరాశ నిస్పృహలుగా ఉంది" అని నిన్న ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి నేటి చదువులపై వ్యాఖ్యానించారు.

రాష్ట్రవార్తలు

కారుమంచిలో కీలక గ్రామకేంద్రం

మంత్రి ఏ.సి.చే శంకుస్థాపన

ఒంగోలు, ఆగస్టు 17: కారుమంచి గ్రామంలో కీలక గ్రామ కేంద్రాన (కీ—పోలీస్ సెంటర్) కి మంత్రి శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఒంగోలు సబ్జడ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి. వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు.

ముసిసవది పైకం నిర్మించి తమ గ్రామాన్ని పరదలనుండి రక్షించుకోవలసిందిగాను, వ్యవసాయపు పనింకు గాను విద్యుచ్ఛక్తిని సరఫరా చేయించవలసిందిగాను కోరుతూ గ్రామపంచాయతీ వారు మంత్రికి స్వాగతం సమర్పించారు.

మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి కొట్లాడుతూ దామర్చుసాగర్ ప్రాజెక్టు మొదటి దశలో 1967 నాటికి ఒంగోలు తాలూకా టంగుటూరు ధ్యాన్ని ఉన్న ముసి నది వరకు నీళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. అహార సమస్యను అధిగమించడానికై 'పంచాన నిరోధర' పథకాన్ని గట్టిగా అమలు జరపాలన్నారు. (స్వ.వి.)

గుంటూరుకు డి. సి. సి. కార్యాలయం మార్పు

ఒంగోలు, ఆగస్టు 18: అక్టోబర్‌లో జరుగనున్న అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశాలకు ఏర్పాటు చేయగలిగే ఉన్న దృష్ట్యా గుంటూరు కాంగ్రెసు సంఘ కార్యాలయాలు కొద్ది రోజులలో జెనారినుండిగుంటూరుకు మార్చబడుతుందని జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రాంబాబ వారపరెడ్డి నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులకు చెప్పారు.

ఈ ఏడాది అక్టోబరు మాసంలో అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశాలు గుంటూరులో జరుగుతవి. ఈ సందర్భంగా ఆప్పనసంఘ కార్యాలయము కూడ గుంటూరులో ప్రారంభించబడుతుంది. కాంగ్రెసులోకి సభ్యులను చేర్చుకునేందుకు ఏ.ఐ.సి.సి. సమావేశాలకు ఏర్పాట్లు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకునే నిమిత్తము జిల్లా కాంగ్రెసు సంఘం వర్షసభ్య సమావేశము సెప్టెంబర్ రెండవవారంలో జరుగుతుందని శ్రీ రాంబాబ వారపరెడ్డి చెప్పారు. (స్వ.వి.)

ఒంగోలు తాలూకా కమ్యూనిస్టుల విజ్ఞప్తి

ఒంగోలు, ఆగస్టు 18: ఒంగోలు తాలూకాను క్షామప్రాంతంగా ప్రకటించాలనీ, తాలూకాలో ప్రతి పంచాయతీలోనూ, పట్టణంలో ప్రతి వార్డులోను చౌకదుకాణాలను తెరవాలని కోరుతూ, మొదు తాలూకా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యమున వెళ్లిన నిరసన ప్రదర్శకులు తహసీల్దారుకు విజ్ఞప్తిని సమర్పించారు.

ఆహార ధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోయినందుకు నిరసనగా వీరంతా పూరేగింపుగా తహసీల్దారు వద్దకు వెళ్లారు. (స్వ. వి.)

అక్కుళ్లు రేటుతే సన్నబియ్యం సప్లయి

అంబాజీపేట, ఆగస్టు 19: అంబాజీపేటలో ఏర్పాటుచేసిన 7 డిపోలకు అక్కుళ్లు బియ్యానికి అధికారులు మంజూరయితే, మిల్లువారు అక్కుళ్ల రేటుకే గార్కి సన్నబియ్యం యిస్తున్నట్లు తెలుస్తున్నది.

అంబాజీపేట డిపోలకు మంజూరుచేసిన బియ్యం బస్తాలను ముమ్మడివరం, అనాలవరం అమలాపురం, పిల్లలమర్రి తెచ్చుకొనడంలో చక్కుం నెదుర్కొనవలసి వస్తూందని వర్తకులు చెప్పిన దృష్ట్యా తెలుస్తున్నది.

కోనసీమలో ఏర్పాటుచేసిన చౌకడిపోలలో బియ్యంపై నేటికి 25 మంది మాత్రమేనని తెలుస్తున్నది. ఇందుకు కారణము ప్రభుత్వము నిర్ణయించిన ధరకంటే, వర్తకులు కిలో 1 రేటు రెండు మూడు పైసలు, తగ్గించి అమ్ముతుండటమేనని, నిర్ణీత రేటు తీసుకునే చౌకడిపోలలో నిర్ణీత నిలుకు దొరకటంలేదని తెలుస్తోంది. ప్రజలకు అందుబాటు ధరలలో బియ్యం ఇవ్వకుండా దొరుకుతున్నాయి. (స్వ. వి.)

నెల్లూరు

స్థానిక ప్రజాక్షేమధర్మసంఘం కుష్ఠురోగుల సంఘం సెక్రటరీ శ్రీ అప్పల ఆంజనేయులు గుప్త సమాజ సేవా సంస్థ సెక్రటరీ శ్రీమతి వెంకట లక్ష్మీదేవి గార్లు వృద్ధులకు చిన్నబిడ్డలకు అల్పాహారము పండ్లు పాలు పంచిపెట్టారు. బీద బాలబాలికలకు నూతన వస్త్రములను రెండు సంఘముల తరపున బహుకరించడమైనది.

వ్యవసాయపరిశోధనమండలి

త్రివేంద్రం, ఆగస్టు 14: కేరళ ప్రభుత్వము వారు రాష్ట్ర వ్యవసాయ పరిశోధన మండలి (బోర్డు) ని ఏర్పాటు చేశారు.

అజ్ఞాతవాసానికి హెచ్చరిక వార్తలు

జనపపున్నయ్య ఖండన

తెనాలి, ఆగస్టు 18: అజ్ఞాతవాసానికి సిద్ధంగా ఉండవలసి కోరుతూ నామపత్రం కమ్యూనిస్టులకు ఢిల్లీలోని వారి కేంద్ర కార్యాలయం రహస్యంగా ఒక పత్రికా ప్రకటన జారీ చేసిందన్న వార్తలను అఖిలభారత అతివాద కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ మాకినేని బసవ పున్నయ్య ఖండించారు.

ఆ వార్తలు ఎవరో కొందరు స్వార్థపరులు అతివాద కమ్యూనిస్టులపై అసత్య ప్రచారాలు చేసేందుకు అల్లిన కట్టుకథలుని, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలేవీ తమ కార్యక్రమంలో లేవనీ, గతంలో ప్రచురించిన పెద్ద పెట్టున అతివాద కమ్యూనిస్టులను ఆకర్షిస్తే చేసే సమస్యే లేదనీ, అజ్ఞాతవాసానికై ఆలోచించవలసిన అవసరమూ లేదనీ శ్రీ బసవ పున్నయ్య నిన్న పత్రికా విలేఖరులకు జారీ చేసిన ప్రకటనలో వివరించారు. (స్వ.వి.)

విజయవాడ ప్రెస్‌క్లబ్ కార్యవర్గము

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 18: ఈనెల 14 వ తేదీన జరిగిన విజయవాడ ప్రెస్ క్లబ్ పర్వ సభ్య సమావేశంలో 1964—65 సంవత్సరానికి క్రిందివారిని కార్యవర్గంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు జె. భాస్కరరావు (అధ్యక్షులు), వి. రామకోటయ్య (ఉపాధ్యక్షుడు), సి. వి. రాజగోపాలరావు (కార్యదర్శి) ఎ. వి. శ్రీనివాస్ (కోశాధికారి), బి. వి. రామారావు, క్రొవ్విడి సూర్యప్రకాశరావు, వి. జి. బాలక్రిష్ణన్.

ఉపరాష్ట్రపతి అయారు చేసిన నిజంధవా పలిని సమావేశము ఆమోదించింది. కమ్మినరు శ్రీ రామారావు నివేదికను చదివి వినిపించారు. 1964 ఫిబ్రవరి 1 న తేదీన ఈ ప్రెస్ క్లబ్‌కు శ్రీ కొత్త రఘురామయ్య ప్రారంభోత్సవం జరిపారు.

21-8-64 నేడే చూడండి
శ్రీ కృష్ణా టాకీస్‌లో (మంబో జంక్షన్) ఫోన్: 32293
ప్రసాద్ అర్టు పిక్చర్సు వారి
* కులగోత్రాలు *
రోజూ 3 ఆటలు మ॥ 2–30, సా॥ 6–15, రాత్రి 9–45 గంటలకు
తారాగణం: నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, గిరిజ, గుమ్మడి, రమణారెడ్డి, సూర్యకాంతం, పద్మనాభం తదితరులు నటించినగొప్పసాంఘికచిత్రం
దర్శకత్వం: కే. ప్రత్యగాత్మ
అడ్వాన్సు బుకింగు: ఉ॥ 9 నుండి మ॥ 12 గంటల వరకు.

అతనికి అత్యంత సౌఖ్యము చేకూరింది...
మరు సుఖవంతుడైన వ్యవసాయదారుడు. అతనికి సమస్తమూ వున్నాయి—సంవత్సరకు రోజు ఆరోగ్యవంతమైన పశువులు... స్వంత ఇల్లు... సంతృప్తి చెందిన కుటుంబము. తన భూమిని సాధ్యమైనంతవరకు సద్వినియోగపరచు కొంటాడు కనుక, ఈ వ్యవసాయదారుడు అధిక పంటసాయమును పొందుతాడు. అతడు ఉత్తమమైన విత్తనములను జల్లి, సమతూక మిశ్రమములో రాలీస్ వారిచే తయారుచేయబడ్డ ఎరువులను తన భూమికి వాడతాడు.
రాలీస్ "టెట్టు గురుతు" ఎరువులు మంచి పంటలను పండించును. వాటిని అధిక పంటసాయమునకై టాటా-ఫైసన్ క్రిమి సంహారిణులతో రక్షించుకోండి. రెండూ చాలా సులభముగా లభించును!

TATA-FISON
PESTICIDES
RALLIS TREE BRAND FERTILIZERS
రాలీస్ ఇండియా లిమిటెడ్
భారత దేశమంతటా.

4 వ.వారం
రచన: ఉప్పలపాటి
సంగీతం: రాజన్-నాగేంద్ర
పాటలు: సి.నారాయణరెడ్డి
ఉప్పలపాటి
కెమెరా: రవికాంత్
కొడాక్ కలర్
సి.డి.టాల్
పూర్ణా రిలీజ్
శ్రీవిత్తల్ ప్రొడక్షన్స్ వారి
అత్తగారు కొత్త కోడలు
కో-ప్రొడ్యూసర్: B.V. శ్రీనివాస్. నిర్మాత-దర్శకుడు: విత్తలాచార్య
NAVARANG

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Radha Krishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras 22244 & 21747. Hyderabad:42703.